


నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
బుధవారం 1-1-2025 పేజీలు 9
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


# కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్కమ్..!

### బీచ్ రోడ్డంగా సందడే సందడి

### మిరుమిట్లుగొలిపే విద్యుత్ కాంతులతో మెరిసిన నగరం

### లేజర్ కాంతులతో తళుక్కుమన్న భామలు





**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్ :**

విశాఖ మహా నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. పాతకు వీడ్కోలు పలుకుతూ...కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ...ఉత్తరాంధ్ర ముఖ ద్వారమైన ఆర్థిక రాజధాని విశాఖ కొత్త అందాలను సంతరించుకుంది. రంగు రంగుల విద్యుద్దీపాలంకరణతో... .మిరుమిట్లు గొలిపే బాణా సంచా పేలుళ్లతో....హేపీ న్యూ ఇయర్ అంటూ యువత కేరింతలతో...అర్ధరాత్రి వరకూ క్రైస్తవులు చేసే ప్రార్ధనలతో...నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టే వేళ...ఆలయాల్లో దైవ సన్నిధిలో గడిపే వారితో...కొత్త కళ సంతరించుకుంది. మంగళవారం మధ్యాహ్నం నుంచే నగరంలోని చాలా విద్యాల యాలు.. .ప్రభుత్వ కార్యాలయాలు బోసిపోయాయి. ఎవరింటికి వారు ముందుగానే చేరుకుని ఇంటిని అందంగా తీర్చిదిద్దే పనిలో పడ్డారు. ఇళ్లు...వాకిళ్లు ముందు కళ్లాపు చల్లి...రంగురంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. .వేసే రంగవల్లులు సందడి వీధుల్లో అందరినీ ఆకట్టుకుంది. పోలీసులు ఎంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా బీచ్ రోడ్డులో హడావిడి ఏ మాత్రం తగ్గలేదు. కుర్రకారు కేరింతలకు ఏ మాత్రం లోటు లేదు. అటు విజయనగరం, శ్రీకాకుళం లోనూ నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అన్ని గ్రామాల్లోనూ ప్రజలంతా సుఖ శాంతులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎప్పుడూ లేనంత ఆనందంగా మంగళవారం అర్ధరాత్రి వరకూ మెలకువగానే ఉండి ఒకరిని ఒకరు పలకరించుకుంటూ...హేపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పట్టణాలు...మండల కేంద్రాలకు మాత్రమే పరిమితమైన ఈ సంస్కృతి మారు మూల గ్రామాల్లోనూ సందడి చేసిందని చెప్పుకోవచ్చు. పొద్దువాలితే...మంచంపై వాలిపోయే కుగ్రామాల్లోనూ...యువత 5జీ మొబైల్స్ పట్టుకుని హేపీ న్యూ ఇయర్ సందేశాలను తమ వారందరికీ పంపుకోవడం చూస్తుంటే...పల్లెలు ఎంతగా ఎదిగిపోయాయోనని ఆయా గ్రామాల ప్రజలు చెప్పుకోవడం కనిపిస్తోంది. కళ్లు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా విన్యాసాలు, ఆకట్టుకునే లేజర్ లైటింగ్ తో విశాఖ మహా నగరంలోని పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్...స్టార్ హోటల్స్ మెరిసాయి. పలు స్టార్ హోటళ్లలో లేజర్ కాంతుల మధ్య సినీ కళాకారులు చేసిన ప్రదర్శనలు హోరెత్తించాయి. వేలాది మంది ప్రజలు బీచ్ రోడ్డుకు వద్దకు చేరుకుని నూతన సంవత్సర ఘడియలను ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. తోటివారికి హ్యాపీ న్యూయర్ చెబుతూ 2025లోకి ప్రవేశించారు. బీచ్ రోడ్డులోని న్యూ ఇయర్ సంబరాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

# రూ.60 కోట్లతో బీటీ రోడ్డు ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పాచిపెంట, డిశంబర్ 31, మేజర్‌న్యూస్**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు వేస్తానని, ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పాచిపెంట మండలం పణుకువలస పంచాయతీ చెరుకుపల్లి గ్రామం నుండి పారమ్మ గుడి వరకు సుమారు రెండు కిలోమీటర్లు తారు రోడ్డు, అర కిలోమీటర్ సిసి రోడ్డును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా పెద్ద చీపురు వలస గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఆగష్టు నెలలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశానని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో చాలా శిలా ఫలకాలు పెట్టారని, కానీ పనులు చేయడానికి నిధులు విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతీ మండలానికి సుమారు ఇరవై కోట్ల రూపాయల మేరకు పనులు మంజూరు చేసామని తెలిపారు. మండలంలో గ్రామాల్లో ఉండే పనులను వారే పూర్తి చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. సాలూరు నియోజకవర్గంలో ఎనభై కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వెళ్ళడానికి కూడా సరైన సదుపాయం లేదన్నారు. గర్భిణీలకు, అనారోగ్యంతో బాధపడే వృద్దులకు రోడ్డు సదుపాయం లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వారి ఇబ్బందులను గమనించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టి తీసుకువెళ్లానని, వెంటనే ఆయన స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసుకుని నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. కారడవలస గ్రామంలో నివసించే వారు ఆసుపత్రికి వెళ్లాలంటే నలభై కిలోమీటర్లు వెళ్లాలని, వారి కోసం కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, చుట్టుపక్కల పదమూడు గిరిజన గ్రామాల ప్రజలు అక్కడ వైద్యం చేయించుకుంటున్నారని వివరించారు. నియోజకవర్గంలో నివసించే ప్రజలకు అండగా ఉంటానని, ఏ సమయంలో వచ్చినా స్పందిస్తానని మంత్రి అన్నారు. శంబర పోలమ్మ గుడి వరకు రోడ్డు వేయించామని, గవరపల్లి ముత్యాలమ్మకు గుడి కట్టించి రోడ్డు వేయించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమయానికి పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెలా ఒకటవ తారీకునే జీతాలు అందిస్తోందని తెలిపారు. చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల ప్రజల ఆకలి తీర్చాలని ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసేసి, పేదల కడుపు కొట్టిందని కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించిందని అన్నారు. ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఇస్తోందని, కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమ ప్రభుత్వమని, మహిళల కోసం ఉగాది నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులో తీసుకురావడం జరుగుతుందన్నారు.



ప్రతీ సోమవారం ఒక్కో మండలంలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ కు ప్రతీ అధికారి హాజరు అవుతారని వారి సమక్షంలో సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా త్రాగు నీరు, సాగు నీరు, విద్యా, వైద్యం, రోడ్లపై దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం సుమారు మూడు వందల కోట్ల రూపాయలతో రాష్ట్రం మొత్తం రోడ్లు వేయడానికి పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన పార్టీ నాయకులు, పాచిపెంట తహశీల్దార్ రవి, మండలాభివృద్ధి అధికారి డి. వి.కె.పాత్రో, గిరిజన అభివృద్ధి సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి. సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ బి.వి.వి. సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించొచ్చు

### ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



**సీతంపేట, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్**

విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. అర్ట్స్ ఎన్జీవో ద్వారా ఢిల్లీ నుండి వచ్చిన విద్యార్థులతో మంగళవారం పీవో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఏ విధంగా ప్రయత్నించాలి, ఎటువంటి ప్రణాళికలు వేసుకోవాలి వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా తాను సివిల్స్ లో విజయం సాధించడానికి దోహదం చేసే అంశాలు, ప్రణాళికలు వంటి విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకునేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్న బాబు, ఏవో సునీల్, డీడీ అన్నదొర, అర్ట్స్ ఎన్జీవో డైరెక్టర్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

### పటిష్టమైన చర్యలు, సమర్ధవంతమైన పోలీసింగ్ విధానంతో

# 2024లో నేరాలు గణనీయంగా తగ్గుముఖం

### జిల్లా పోలీస్ వార్షిక నేర గణాంకాలు నివేదికను విడుదల చేసిన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి




**శ్రీకాకుళం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్**

గత ఏడాది కంటే 2024 సంవత్సరంలో జిల్లాలో 17శాతం నేరాలు తగ్గినట్టు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి వెల్లడించారు. మంగళవారం ఇక్కడ ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 లో 11017 కేసులు నమోదు కాగా, 2024 సంవత్సరంలో 9434 కేసు నమోదైనట్టు వివరించారు. గ్రామాలు దత్తత, విజిబుల్ పోలీసింగ్ ద్వారా జిల్లాలో నేరాలు నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టినట్టు పేర్కొన్నారు. మహిళలు, మైనర్ బాలికల భద్రతకు ఎంతగానో ప్రాముఖ్యం క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ నేరాలు 10 శాతం తగ్గాయన్నారు. సంచలనాత్మకమైన ప్రాపర్టీ కేసులు ఛేధించినట్టు ఆయన వివరించారు. 2025 లో సమర్థవంతమైన పోలీసింగ్ విధానం, సంకల్పం, డ్రగ్స్ వద్దు బ్రో పేరట విస్తృతంగా అవగాహన కార్యక్రమంలో మెరుగైన పోలీస్ సేవలు ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా పోలీసులతో పాటు మహిళా పోలీసులు పాఠశాలలు కళాశాలలో గ్రామాల్లో సందర్శించి అవగాహన కల్పించడం ద్వారా మహిళలు పిల్లలపై జరుగుతున్న దాడులు పూర్తిస్థాయిలో అరికట్టగలిగామన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్. మొట్టమొదటిసారిగా డ్రోన్ కెమెరా నిఘా, పోలీస్ డాగ్ సోదాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమం ద్వారా స్వీకరించి ఫిర్యాదులను పరిష్కరించి భాదితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించామన్నారు. 2024లో 2022 అర్జీలు రాగా 1935 పరిష్కారం. జిల్లాలో టెక్నాలజీని ఉపయోగిస్తూ క్రైమ్‌ను కంట్రోల్ చేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాద మరణాల వార్షిక రేటు గతంతో పోల్చితో 4 శాతం కి తగ్గిందని, రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా అవగాహన. కల్పిస్తున్నామన్నారు. డ్రగ్స్,మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, రహదారి భద్రతా నియమాలపై క్షేత్రస్థాయిలో ప్రజలు, విద్యార్థులకు 1315 సంకల్పం , డ్రగ్స్ వద్దు బ్రో పేరిట అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. మొబైల్స్ మిస్సింగ్ ఫిర్యాదులకు వెంటనే స్వీకరించి,575 మొబైల్స్ రికవరీ చేసి భాదితులకు అప్పగించినట్టు వివరించారు. డయల్ 112 ద్వారా 7788 కాల్స్ ద్వారా.. ఆపద వచ్చిందంటే వెనువెంటనే సహాయం అందేలా కృషి చేశామన్నారు. 2024 లో 408 మిస్సింగ్ కేసులపై అధిక దృష్టి సారించి ఉత్తమ ప్రయత్నాల ఫలితంగా 390 మిస్సింగ్ కేసులు ఛేధించినట్టు పేర్కొన్నారు. ఈ ఏడాదిలో 260 చోరీ కేసుల్లో 298 నేరస్తులను అరెస్టు చేసి మొత్తం 2 కోట్లు 60 లక్షలు రూపాయల రూపాయలు రికవరీచేశామన్నారు. 2023తో పోలిస్తే 2024లో మర్డర్ కేసులు 36%, కిడ్నప్ కేసులు 17%, చీటింగ్ కేసుల్లో 31% చొప్పున గణనీయంగా తగ్గిందన్నారు. జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టేందుకు , పరోక్షంగా జిల్లా పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు కూడా ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఇతరులకు ఇబ్బంది లేకుండా జరుపుకోవాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

### నర్సీపట్నం మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా

# స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రమాణ స్వీకారం





**నర్సీపట్నం డిసెంబరు 31 మేజర్‌న్యూస్**

నర్సీపట్నం మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా గౌరవ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారు ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు కొంతమంది వైసిపి సభ్యులు సమావేశానికి హాజరుకాకపోయారు. మెజార్టీ ఉండటంతో కార్యక్రమం నిర్వహించారు. ఇద్దరు వైసిపి సభ్యులు కూటమికి మద్దతు ఇచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆదిలక్ష్మి, వైసిపి వైస్ చైర్మన్ గొలుసు నరసింహ మూర్తి సమావేశానికి హాజరయ్యారు. సభ ప్రారంభంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించి, సభ్యులు కాసేపు మౌనం పాటించారు. మున్సిపాలిటీలో కూటమి మెజార్టీ పెరిగిందని స్పీకర్ పేర్కొన్నారు. తన ఎంపీ ఉన్న కాలంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఫైనాన్స్ మినిస్టర్ గా ఉన్న సందర్భాలను గుర్తుచేశారు. “మన్మోహన్ సాధారణ జీవితం గడిపారు. పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వల్లే రూపాయి విలువ పెరిగింది, దేశం అభివృద్ధి చెందిందంటే వీరు తీసుకువచ్చిన సంస్కరణలు ఆలోచన విధానాలే అని అన్నారు. మున్సిపల్ సమావేశం ఉందని నోటీసు ఇచ్చిన తరువాత, రద్దు చేయడా నికి తగిన కారణం ఉండాలని వ్యాఖ్యానించారు. ఉద్దేశ పూర్వకం గానే సమావేశం కు రాలేదని అన్నారు కోరం ఉంటే చైర్మన్ లేకపోయినా మీటింగ్ నిర్వహించవచ్చు అని తెలిపారు. బడ్జెట్ ప్రకారం నిధులు వ్యయం చేయడానికి సహకరించాలని ఇష్టారాజ్యంగా సమావేశం రద్దు చేయడం మంచి పద్ధతి కాదు అని స్పష్టంచేశారు. దీనిపై ప్రభుత్వానికి రిపోర్టు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కి ఆదేశాలు ఇచ్చారు. మున్సిపాలిటీకి ఇప్పటివరకు రూ. 14 కోట్ల 11లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని వార్డులకు నిధులు పార్టీలకు అతీతంగా కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ. 10 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో పనులు పూర్తి చేయాలని సూచించారు. గతంలో 4కోట్ల 16 లక్షలతో సిసి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరిలో మరో రూ. 5 కోట్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలి టీలకు ప్రజలు ఇచ్చిన మెజార్టీకి కృతజ్ఞతగా అన్ని వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పీకర్ గారు అన్నారు. కోరం ఉంటే చైర్మన్ లేకపోయినా తీర్మానాలు చెల్లుతాయనే చట్టం ఉంది.. స్పీకర్ స్థాయిలో మున్సిపల్ సమావేశానికి వచ్చిన నాన్ను ఆహ్వానించ వలసింది పోయి సభకు రాకపోవడం ఏంటని స్పీకర్ అయ్యన్న అన్నారు. పార్టీలకతీతంగా కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి అన్ని వార్డులు అభివృద్ధికి కృషి చేస్తుంటే అభినందించాల్సింది పోయి సమావేశానికి దూరంగా ఉండటం పద్ధతి కాదన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సమావేశానికి రాకపోయిన మెజార్టీ సభ్యుల కోరం ఉంటే మున్సిపల్ సమావేశం నిర్వహించ వచ్చుననే చట్టం ఉందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యునిగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మీ సమావేశం నిర్వహణకు సంబంధించి నోటీసు ఇచ్చారన్నారు. ఈ నోటీసు చూసిన వెంటనే తాను ఎక్స్ అఫిషియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేస్తానని కమిషనర్కు సమాచారం ఇచ్చానన్నారు. తాను సమావేశానికి వస్తున్నానని తెలిసినప్పుడు చైర్మన్ ఒక స్పీకర్ స్థాయి వ్యక్తిని సాదరంగా ఆహ్వానించి ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. పైగా బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేయాలని ఎలా చెబుతారని అన్నారు.

సమావేశం ఉందని నోటీసులు ఇచ్చి నప్పుడు సమావేశం రద్దు చేస్తున్నట్లు మళ్లీ నోటీసులు ఇచ్చారా అని కౌన్సిల్ సభ్యులను ప్రశ్నించారు. కౌన్సిల్ సభ్యులు నోటీసు లు ఇవ్వలేదని ముక్తకంఠంతో తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు బడ్జెట్ను ఆమోదించాలని కమిషనర్ సురేంద్ర ను ఆదేశించారు. కోరం పూర్తిగా ఉందని చట్టం ఎవరికి చుట్టం కాదని చట్టాన్ని గౌరవించాలని బడ్జెట్ను వ్యతిరేకించడం కరెక్ట్ కాదని అందరికీ సమానంగా నిధులు ఇస్తున్నామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. కౌన్సిల్ సభ్యులు పురపాలక సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ధన్యవాదాలు తెలిపారు.


## ఆరోగ్య విషయాలు, సికిల్ సెల్ ఎనీమియాపై కళాజాత



**గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రాంతంలో ఆరోగ్య విషయాలు, సికిల్ సెల్ ఎనీమియా పై అవగాహన పరిచేందుకు కళాజాతాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం గుమ్మలక్ష్మీపురం మండలం, రేగిడి పీహెచ్సీలో మూడు గ్రామాలలో రాజమహేంద్రవరానికి చెందిన వి ఎస్ ఆర్ రూరల్ మీడియాచే ఆరోగ్య విషయాలపై కళాజాత, మ్యాజిక్ షో కళాకారులు రఘురామ్, చిరంజీవిలచేత నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ సౌజన్యంతో రేగిడి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్స్ వై.శంకర్, ఎం.ప్రదీప్ కుమార్ వారి ఆదేశానుసారం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం రేగిడి పిహెచ్సి వైద్య సిబ్బంది వారి నేతృత్వంలో కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్ హెచ్పి ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో జన్యుపరంగా వచ్చే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాల కోసం వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం అలాగే దోమల వల్ల ప్రబలుడుతున్న మలేరియా ఫైలేరియా డెంగ్యూ వ్యాధుల కోసం పరిసరాల పరిశుభ్రత కోసం వివాహ వయస్సు మరియు ఇంటి వద్దనే కాన్పుల కోసం ప్రతి ఒక్కరు కూడా ఆహారం తినే ముందు మలవిసర్జన తరువాత చేతులు శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన మొదలగు అంశాలపై కళాజాత నిర్వహించారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

**మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పార్టీ శ్రేణులు**



పార్వతీపురం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో గల పురపాలక సంఘం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ జన్మదిన పురస్కరించుకొని నేడు గడి వీధిలో గల వారి నివాసంలో నిర్వహించిన జన్మదినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పూల బొకెను అందచేసే పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ చేసి ఒకరికి ఒకరు తినిపించి ఘనగంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఛైర్పర్సన్ బోను గౌరీస్వరి, వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జేసీ ఏస్ కన్వీనర్ గౌర్లీ మాధవరావు, కౌన్సిలర్ సభ్యులు మంత్రి ఉమామహేశ్వరి, చీకటి అనురాధ, ఏస్ లావణ్య, అర్ చిన్నం నాయుడు, మజ్జి శషికర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ గౌశ్యా బేగం, వై త్రినాథ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సరివిసెట్టి శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సఫీ, సీనియర్ నాయకులు నేరేడుబిల్లి సదానందం, ఆకుల శ్రీనివాసరావు, చందక ఆనంద్, బోను ఆదినారాయణ, పాత గౌరీ శంకరరావు, చందక దేశాలు, వి నేతాజీ, ఏస్ సందీప్, బుగత రాజు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చొరవతో మారుమూల గ్రామాల రోడ్లకు విముక్తి



కొయ్యూరు డిసెంబర్ 31మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వ పుణ్యమా అని మారుమూల గ్రామాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని, మొట్టమొదటిసారిగా బూదరాళ్ల పంచాయితీ, గరిమండ గ్రామంలో సిసి రోడ్డు మంజూరు కావడం పట్లసర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, ఎంపీటీసీ వంతల కుమారి, వార్డ్ మెంబర్ సంజవ్ , తదితర గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసారు.మారుమూల గరిమండ గ్రామానికి 163 మీటర్ల సీసీ రోడ్ కి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మంజూరు చేసింది. ప్రారంభానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, బూదరాళ్ల ఎంపీటీసీ వంతల కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి ముత్యాలమ్మ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు రోడ్లు మంజూరు చేసి, డోలి మోతల కష్టాలనుండి గిరిజనులను కాపాడుతానని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు అన్నమాటకు కట్టుబడి మారుమూల గ్రామాల అభివృద్ధికి కంకణం కట్టుకోవడం మారు మూల గిరిజనుల అదృష్టంగా భావించారు. ఇందులో భాగంగా గరిమండ గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డు నాణ్యత పరిమణాలు పాటించాలని సంబంధిత అధికారులను సర్పంచ్ ముత్యాలమ్మ కోరారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సంజవ్, వంతమర్రి పెద్ద వంతల నారాయణ, కూటమి నాయకులు కూనిశెట్టి చంద్రరావు, కొర్ర త్రినాథ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయం

**- మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**

కే కోటపాడు, డిసెంబర్ 31 (మేజర్ న్యూస్): పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్పష్టం చేశారు. మండలంలోని కె.సంతపాలెం గ్రామంలో ప్రభుత్వ పెన్షన్లను ఇంటింటికి తిరిగి ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అప్పుల పాలైన రాష్ట్రాన్ని ఒడ్డుకు చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని కొనియాడారు. అలాగే మండలంలో చంద్రయ్యపేట, ఉగ్గినవలస, కింతాడ శివారు గొల్లలపాలెం, పాత వలస గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి కార్యదర్శులు వీఆర్వోలు పెన్షన్లను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్, మండల ప్రత్యేక అధికారి పూర్ణిమా దేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కసిరెడ్డి అప్పలనాయుడు, కన్నూరు సూర్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్ బొడ్డు అక్కు నాయుడు, చల్లా తులసి, సబ్బవరపు రాము నాయుడు, సబ్బవరపు వాసుదేవ నాయుడు, లెక్క అచ్చి బాబు, మతలకన్నాయుడు( మీసేవ నాయుడు) తదితరులు పాల్గొన్నారు.



## తెలగ కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తాం



విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ :విజయనగరంలోని అయ్యన్నపేట సమీపంలో గల జగదాంబ నగర్ లో ఉత్తరాంధ్ర తెలగ సమన్వయ సదస్సు మంగళవారం జరిగింది. ఉత్తరాంధ్ర తెలగ సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొన్నారు. తెలగ కుల హక్కుల సాధన అభివృద్ధి దిశగా పనిచేయాలని ఈ సదస్సులో నాయకులు నిర్ణయించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎజ్జు మురళీకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మిరాకిల్ సంస్థ అధినేత లోకం ప్రసాద్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా తెలగ కులస్తులు అన్యాయానికి గురవుతున్నారని ఉత్తరాంధ్ర జిల్లాల్లో వెనుకబడి ఉన్న తెలగ కులస్తులకు రిజర్వేషన్లు పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు రాజకీయ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు ఈ సమస్యలపై ఉత్తరాంధ్ర జిల్లాల తెలగ సమన్వయ సంఘం ఐక్యంగా పోరాటం చేస్తుందన్నారు సంఘం అధ్యక్షులు ఎజ్జు మురళీకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న తెల్లగా కులస్తులను ఏకతాటిపైకి తెచ్చి సమస్యలపై పోరాటం చేయాలన్నది తమ అభిమతమని పేర్కొన్నారు తరచూ సమన్వయ సమావేశాలు నిర్వహించి సంఘాన్ని బలోపేతం చేసి సమస్యలపై పోరాటం సాగిస్తామని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి అజిత్ కుమార్ విశాఖ జిల్లా ప్రతినిధి రవీంద్రనాథ్ ఠాగూర్ జిల్లాల సంఘాల ప్రతినిధులు నాయకులు ఈ సమన్వయ సదస్సులో పాల్గొన్నారు.

## పెసా ఎన్నికల అధికారుల శిక్షణలో పాల్గొన్న పీఓ



పార్వతీపురం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :పెసా ఎన్నికల నిర్వహణ అధికారులకు, తహశీల్దారులు, ఎంపీడీఓలతో పార్వతీపురం ఐటీడీఏ పీఓ, సబ్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక గిరిమిత్ర భవనంలో 8 మండలాలకు చెందిన 78 గ్రామ పంచాయితీల్లోని 278 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి దేశ ఎన్నికలు నిర్వహించాలని పీఓ ఈ శిక్షణలో



తెలిపారు. కురుపాంలో128, గుమ్మలక్ష్మీపురంలో 71, కొమరాడలో 20, జియ్యమ్మ వలసలో 6, పాచిపెంటలో 36, సాలూరులో 15, మక్కువలో 1,మెంటాడలో 1 గ్రామానికి గాను ఎన్నికల ప్రొఫార్మాలను ఎంపీడీఓలకు అందజేశారు. పెసా ఎన్నికలను జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించాలని పీఓ ఈ సందర్బంగా ఆదేశాలు జారీచేశారు.

### నూతన సంవత్సరం వేళ ఇంటికి చేరిన

## మహారాష్ట్ర వాసి



సీతమ్మ ధార డిసెంబర్ 31 (మేజర్ న్యూస్ ): మూడేళ్ళ తరువాత రవీంద్ర యశ్వంత్ ఇళ్ళు చేరడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఇతనిది మహారాష్ట్ర విక్రమ్ ఘడ్ తాలుకాలోని వలావిపడ గ్రామం. ఈరోగం లేక ముందు అందరితో మంచిగా ఉండేవాడు. తర్వాత భార్య పిల్లలు దూరమయ్యారు. పోలీస్ కంప్లయింట్ ఇచ్చి వెతకడం మొదలుపెట్టారు. వైజాగ్ లో పట్టుబడ్డ రవీంద్రకు ఏయూటీడి, శ్రద్ధ వారు అందించిన సేవలతో మామూలు మనిషి అయ్యాడు. వైజాగ్ నుంచి నేరుగా తమ్ముడు యశ్వంత్ వలావి కు అప్పగించినట్లు ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు, శ్రద్ధా సోషల్ వర్కర్ ఫర్జాన అన్సారీ తెలిపారు.

## ఒకరోజు ముందుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్

**- అందజేసిన బుడుమూరి గోవింద్**

ఆరిలోవ, డిసెంబర్ 31 (మేజర్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల తో విశాఖ తూర్పునియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు 9వ వార్డు ఇంచార్జ బుడుమూరిగోవింద్ ఆధ్వర్యంలో సింహగిరికోలని, సంజయ్ గాంధీ కాలనీ , హనుమంతువాక, విశాలాక్షినగర్, ఎస్సీ ఎస్టీ కాలనీ , పోలీస్ కోటర్స్ జోడుగుళ్ళపాలేంలలో 1న సెలవు కాబట్టి ఒకరోజు ముందుగా ఎన్టీఆర్ భరోషా పెన్షన్ను మంగళవారం ఉదయం ఇంటింటికి వెళ్ళి అందజేశారు. ఈకార్యక్రంలో 9వ,వార్డు ఇంచార్జ బుడుమూరి గోవింద్ , ప్రధాన కార్యదర్శి గడ్డవలసవెంకటరావు, మరియు ఐ టి పి అద్యక్షులు బాదరుబాలరాజు, నల్లాన ఈశ్వరరావు,నల్లానపెద్ద, మహిళా అద్యక్షురాలు బుడుమూరిభూలక్ష్మి, బట్టాన రాంబాబు, సీఓ నాగమణి, సచివాలయం కార్యదర్శి వీరేంద్ర, రవీంద్ర పాల్గొన్నారు.



# జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక

**-జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



అనకాపల్లి ప్రతినిధి, డిశంబరు 31,మేజర్ న్యూస్: జిల్లాలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి, ప్రచారానికి ప్రణాళికలు తయారుచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తంతడి, సీతంపాలెం బీచ్ లలో అభివృద్ధికి భూమి అందుబాటులో గలదని, అక్కడ పర్యాటక అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుసాయాలు కల్పనకు ప్రతిపాదనలు సిద్దంచేయాలని తెలిపారు. సోలారు లైటింగు, వాచ్ టవరు ఏర్పాటుకు పోలీసుశాఖ ప్రతిపాదనలు చేసిందని, టూరిజం శాఖ నుండి స్టాల్స్, టాయిలెట్స్, రోడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దంచేయాలని తెలిపారు. కొండకర్ల ఆవను ఎకో టూరిజం గా అభివృద్ధిచేయుటకు, ఫెడల్ బోటు, ఫ్లోటింగు రెస్టారెంట్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వాలాబు వాటర్ ఫాల్స్ వంటి ప్రదేశాలను గుర్తించి అబివృద్ధిచేయుటకు ప్రణాళికలు తయారుచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో టూరిజం అబివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని, జిల్లాలో పర్యాటక ప్రదేశాలపై విస్తృత ప్రచార కల్పించాలన్నారు. బొజ్జన్నకొండ వద్ద ఫుడ్ కోర్టు, కొండకర్ల ఆవ వద్ద ఫెడల్ బోట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బుద్దుని స్థూపాలు గల ప్రదేశాలను చరిత్ర ఆధారంగా అనుసంధానం చేస్తూ ప్రత్యేక ప్యాకేజీ రూపొందించాలని తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం బీచ్ లలో విపరీతమైన రద్దీ ఉంటుందని, తంతడి, సీతంపాలెం బీచ్ లను అభివృద్ధి చేయడం ద్వారా విశాఖపట్నం వచ్చే టూరిస్టులను ఆక్షర్షించవచ్చునని తెలిపారు. జిల్లాలో అనేక దేవాలయాలు ఉన్నాయని, వాటికి ప్రచారం కల్పించడం ద్వారా టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అభివృద్ధి అధికారి కె.మనోరమ, అడిషనల్ ఎస్.పి. ఎం. దేవప్రసాద్, ట్రావెల్ అండ్ టూర్ ఆపరేషన్స్ ప్రెసిడెంటు కె. విజయమోహన్, హెూటల్ అసోసియేషన్ ప్రెసిడెంటు ఎం.వి.ప్రవీణ్ కార్తీక్, కళ్యాణి అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఐ.శ్రీనివాస్, ఆర్కియాలజీ డిపార్టుమెంటు కన్సర్వేటర్ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్‌తోనే ఉద్దానానికి మహర్దశ

**పలాస అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



పలాస, డిసెంబర్ 31 మేజర్ న్యూస్:ఎయిర్ పోర్ట్ నిర్మాణం తోనే ఈ ప్రాంత ఉద్దానానికి మహర్దశ చేకూరుతుందని, పలాస అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష అన్నారు.పలాసలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.పలాస నియోజకవర్గంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరిగితే ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అలాగే రైతులకు రెండింతలు నష్టపరిహారం చెల్లించిన తరువాత ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు.పలాస ఎమ్మెల్యే గా తాను ప్రాతినిధ్యం వహించిన అనంతరం ఏడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధి పై పలు విషయాలను వెల్లడించారు.ఎవరికీ నష్టం కలుగకుండా ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరుగుతుందని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని తాను కోరుకుంటున్నానని,మాజీ మంత్రి అప్పలరాజు ఈ వ్యవహారంపై పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా వారి నాయకులకు కూడా తప్పుడు ప్రచారాలకు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.ఇదే ఎయిర్ పోర్ట్ వైసీపీ హయాంలో జరిగి ఉంటే తాము సంపూర్ణ సహకారం అందించేవారమని స్పష్టం చేసారు.కొంతమంది ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి స్థానికేతరులను రప్పించి ఆందోళన చేయిస్తున్నారని మండి పడ్డారు. జిల్లాలోనే పలాస గుండెకాయ వంటిది అని దీన్ని గుర్తించి కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు ఎయిర్ పోర్ట్ ను ఇక్కడ నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని అనే నినాదంతో ఎండమావిగా మిగిలిపోయిన వంశధార నీరు రప్పించి ఆయకట్టు రైతులకు అందించామని, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులు నియోజకవర్గంలో చేపట్టామని గుర్తు చేశారు.గిరిజన ప్రాంతమైన డబారుసింగి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.3 కోట్లతో ఆశ్రమ పాఠశాల మంజూరు చేయడం జరిగిందని,పలాస కాశీబుగ్గ పురపాలక సంఘానికి కేవలం పారిశుధ్య నిర్వహణ కోసం రూ.45 లక్షలు నిధులు ఇచ్చామన్నారు.పలాసలో కేంద్రీయ విద్యాలయం,జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు,సాగునీరు,కాలువల ఆధునీకరణ, యువకులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు తొందరలోనే నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఆఫ్ షోర్ రిజర్వాయరు నిర్మించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నామని, ఇప్పటికే దీనికోసం ఎన్డీఏ ప్రభుత్వం రూ.35 కోట్లు నిధులు విడుదల చేసిందన్నారు.రైల్వే ఫ్లైఓవర్ వంతెన పనులు ఏడాదిలో పూర్తి చేసి పలాస కాశీబుగ్గ పట్టణ ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే శిరీష హామీ ఇచ్చారు.

## బడ్జెట్ సమావేశానికి చైర్పర్సన్ రాకపోవడం దురదృష్టకరం



నర్సీపట్నం డిసెంబరు 31 మేజర్ న్యూస్: స్పీకర్ అయ్యన్న మున్సిపల్ సమావేశానికి వస్తేనర్సీపట్నం మున్సిపాలిటీకి అభివృద్ధి కోసం 4 కోట్ల 11 లక్షల రూపాయలను గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇచ్చినట్టు, మున్సిపాలిటీ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు చెప్పారు. ఈ సందర్భంగా, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు మీడియాతో మాట్లాడుతూ, 5 రోజులు క్రితం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కోసం ఎజెండా పంపినప్పటికీ, ఈ రోజు వైసిపి కౌన్సిలర్లు, ముఖ్యంగా చైర్పర్సన్ సుబ్బలక్ష్మి సమావేశానికి హాజరు కాలేదని చెప్పారు.సంవత్సరానికి ఒకసారి జరిగే 15 ఫైనాన్స్ బడ్జెట్ సమావేశం జరగాలని, గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు ఇచ్చిన 4 కోట్ల 11 లక్షల రూపాయలు ఈ రోజునే కౌన్సిల్లో ఆమోదం పొందాలని మధు అన్నారు.ప్రజల అభివృద్ధి కోసం వార్డు స్థాయిలో జరిగే సమావేశాలకు వైసిపి కౌన్సిలర్లు హాజరుకాలేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.ఇంకా, నర్సీపట్నం ప్రజలపై మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కు ఎటువంటి అభిమానం లేదని చెప్పారు.వైసిపి కౌన్సిలర్లు, చైర్మన్ రాకపోతే, సమావేశం జరగడం కష్టమని, బడ్జెట్ మరియు కౌన్సిలర్ ఎజెండా తీర్మానాలు ఆమోదం పొందవని అంచనా వేశారు.అయ్యన్నపాత్రుడు గారు అన్ని వార్డులకు నిధులు కేటాయించినట్లు చెప్పారు.వైసిపి వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు.నర్సీపట్నం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఉద్దేశంతోనే ఈ రోజు గౌరవ స్పీకర్ గారు మున్సిపల్ సమావేశానికి హాజరై, ఎక్స్ ఆఫిషియో మెంబరుగా ప్రమాణస్వీకారం చేసినట్లు తెలిపారు.మున్సిపల్ కార్యాలయానికి గౌరవ స్పీకర్ గారు వస్తుంటే , చైర్మన్ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించవలసి ఉంటుందని పేర్కొన్నారు.మన్మోహన్ సింగ్ స్వర్గస్తులైనందుకు సంతాప దినాల్లో భాగంగా మున్సిపల్ సమావేశం నిలిపివేయాలని నోటీసు పంపినట్లు చెప్పారు.మన్మోహన్ సింగ్ మరణం తర్వాత, వైసిపి మాజీ ఎమ్మెల్యే, నాయకులు బైక్ ర్యాలీ, ధర్నాలు చేపట్ట లేదా అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో వైసీపీ పార్టీ భూస్థాపితం అవుతుందని మధు అన్నారు.

# శంబరలో 'అమ్మ' జాతరకు వేళాయే...

- గ్రామంలో మ్రోగిన పోలమాంబ జాతర ఢంకా
- అమ్మ రాకతో శంబరలో పండుగ వాతావరణం
- జాతరకు ముస్తాబు అవుతున్న శంబర
- జాతర పై ప్రత్యేక దృష్టి సారించిన అధికార యంత్రాంగం
- రాష్ట్ర గిరిజన జాతర గా ప్రకటించడంతో పకడ్బందీగా ఏర్పాట్లు







మక్కువ, డిసెంబర్ 31 , మేజర్ న్యూస్:- కొండ కోనల్లో ఉన్న శంబర గ్రామానికి ఇప్పుడు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఇందుకు ప్రధాన కారణం ఒడిస్సా , చతిస్ఘడ్ రాష్ట్ర సరిహద్దులో గల పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం శంబర గ్రామంలో ఉత్తరాంధ్ర రాష్ట్రాల్లోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన మహిమ గల మహాతల్లి వరప్రదాయని శ్రీ పోలమాంబ అమ్మవారు శంబర గ్రామంలోని కొలువు తీరడంతో గ్రామానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఈ నేపథ్యంలో శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఢంకా శంబర గ్రామంలో మ్రోగడంతో పండగ వాతావరణం నెలకొంది. "అమ్మ" జాతరకు వేళ కావడంతో శంబర గ్రామంలో ఎన్నడు కనివిని చూడని అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరను రాష్ట్ర ప్రభుత్వం " రాష్ట్ర గిరిజన జాతరగా "గుర్తించడంతో మరింత ప్రత్యేకత సంతరించుకుంది. ఇందులో భాగంగానే అధికారం చేపట్టిన అనుక్షణమే మండల ఆడబిడ్డగా , ఈ ప్రాంతీయల అభిమానిగా గుర్తింపు పొందిన గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ గ్రామ అభివృద్ధి తో పాటు , అమ్మవారి ఆలయాల పరిసరాల అభివృద్ధికి ఏకంగా 2.40 కోట్ల రూపాయలు మంజూరు చేయడం విశేషం. గ్రామ చరిత్రలో ఇంత గొప్ప అభివృద్ధి జరగడం ఇదే ప్రథమం. ఈ కీర్తి మంత్రి గుమ్మడి సంధ్యారాణి వారికే దక్కుతుంది. ఈ ఏడాది జాతరకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుండడంతో, గతం కంటే భిన్నంగా జాతర నిర్వహించేందుకు దేవదాయ ధర్మాదాయ శాఖ కూడా ప్రత్యేక చర్యలు చేపట్టడం గమనార్హం. ఈ నేపథ్యంలో 27 , 28, 29 తేదీల్లో జరగనున్న శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు సరిహద్దు రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇందుకు తగ్గట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ముందస్తు ప్రణాళికతో జాతర ఏర్పాట్లు పగడ్బందీగా జరుగుతున్నాయి. ఇంతటి అభివృద్ధిని చూసి జాతరకు వచ్చే భక్తులే నివ్వెరపోయే విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పడం అతిశయోక్తి కాదు.! ఈ నేపథ్యంలో సోమవారం నాడు శ్రీ పెద పోలమాంబ అమ్మవారిని గ్రామంలోకి తీసుకురావడం తో జాతర ప్రారంభమైంది. జాతర ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ నేతృత్వంలో అధికార యంత్రాంగం శంబర పై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే శంబర గ్రామాన్ని మూడుమార్లు సందర్శించి తగు సూచనలు సలహాలు చేశారు. సబ్ కలెక్టర్ కూడా శంబర జాతర ఏర్పాట్లు ఇదివరకే పరిశీలించడం జరిగింది. సోమవారం నాడు మంత్రి సంధ్యారాణి , కలెక్టర్ , ఎస్పీల నేతృత్వంలో జిల్లా అధికారి యంత్రంగాతో జాతరపై ప్రత్యేక సమీక్ష సమావేశం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. అంతకంటే ముందు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో పార్వతీపురంలో జాతర నిర్వహణపై సమీక్ష నిర్వహించడం జరిగింది. అమ్మవారిని దర్శించుకుని ఎందుకు వచ్చిన భక్తులు కాళ్లకు మట్టి అంటకుండా అమ్మవారిని దర్శించుకోవాలనే నా కోరిక .. అని స్వయంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించడం విశేషం. మరో విశేషం ఏమిటంటే.? చదురు గుడి వెనుక జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు మంత్రి స్వయంగా పరిశీలించినప్పుడు , మీ కోరిక నెరవేరిందా.? అని ఆలయ కార్యయ నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ను ఉద్దేశించి చిరునవ్వుతో వ్యాఖ్యానించడం విశేషం. కార్యయ నిర్వహణ అధికారి కూడా జరుగుతున్న పనులలో తమ దైన మార్కు కనబరుస్తూ , ముందస్తు ప్రణాళికతో పనులు జరిపించడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది.! ఏది ఏమైనా.. శ్రీ పోలమాంబ అమ్మవారు కొలువు తీరడంతో శంబర ఖ్యాతి దశదిశల వ్యాప్తి చెందడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతీ ఇంట పింఛన్ల పండగ

**- స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**-నూతన పింఛన్లు పంపిణీలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్**

ఆమదాలవలస రూరల్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతినెల పించన్ దారుల ఇళ్లలో పండగ వాతావరణం కనిపిస్తోందని కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరం గ్రామంలో నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికి 4 వేలు రూపాయలు పింఛను ఒకటో తేదీనే అందజేస్తున్నామని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంపుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృద్ధులు, ఒంటరి మహిళలు, నిరుపేదల, దివ్యాంగుల, ముఖాల్లో సంతోషం రెట్టింపు అయిందని చెప్పారు.



గత ప్రభుత్వంలో పింఛన్ దారులు అనేక అవస్థలు పడే వారిని, పింఛన్ ఎప్పుడొస్తుందో తెలియని తికమక పరిస్థితి నెలకొనేదన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా ముందుకు సాగుతోందని చెప్పారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని వివరించారు. పింఛన్లు తొలగిస్తారు అంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో నిజం లేదని ప్రజలు సంతోషంగా ఉండడం తట్టుకోలేక వారిలో ఆందోళనలో రేకెత్తిస్తున్నారని పేర్కొన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. గత ఆరు నెలలుగా నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, కాలువలు నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం మరింత చేరువ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## జిల్లా సైన్స్ పేర్ కు కొత్తూరు విధ్యార్థులు ఎంపిక

కొత్తూరు డిశంబర్ 31(మేజర్ న్యూస్ ) జిల్లా స్థాయిలో నిర్వహించే సైన్స్ పేర్ కు కొత్తూరు మండలం నుండి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వసప కస్తూరిభా బాలికల పాఠశాలలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన లో ప్రతిభ కనపర్చిన పి హరిణి, టి లిఖిత , యల్ గీతిక ,ఎంపికయ్యారు. ఉపాధ్యాయుల విభాగం లో నివగాం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయు లు బి శ్రీనివాసరావు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ఎంపికైనట్లు మండల విద్యా శాఖధికారి శ్రీనివాసరావు వెల్లడించారు. మండలం నుండి జిల్లా సైన్స్ పేర్ కు నలుగురు ఎంపికైనట్లు ఆయన వెల్లడించారు. వసప కేజీబివి లో మండల స్థాయివైజ్ఞానిక ప్రదర్శన విధ్యార్థుల మేధస్సుకు పదును పెట్టేవిధంగా ఉంటాయని ఆయన అన్నారు.

# హైందవ శంఖరావానికి భారీ ఎత్తున సిరిపురం దళం

**భారీ ఎత్తున తరలి వెళ్లేందుకు సిద్ధం చేస్తున్న సిరిపురం అనుచర దళం**



కొత్తూరు డిశంబర్ 31(మేజర్ న్యూస్)విజయవాడలో జనవరి 5న జరగనున్న హైందవ శంఖరావానికి పాతపట్నం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీనేత సిరిపురం తేజేశ్వరరావు నేతృత్వం లో భారీఎత్తున ఆయన అనుచర దళం వెళ్లేందుకు ముమ్మరఏర్పాట్లు చేస్తున్నారు.సిరిపురం భారతీయ జనతాపార్టీ లో చేరిన తర్వాత విజయవాడలో రాష్ట్రీయస్వయం సేవక్ సంఘ్(ఆర్ యస్ యస్) నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు ఆయన అనుచరులు ముమ్మర ఏర్పాట్లుచేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ కి మనుగడలేని సమయంలో సిరిపురం ఆపార్టీలో చేరి సభ్యత్వనమోదు లో జిల్లాలో ద్వితీయ స్థానానికి చేర్చడంగమనార్హం.

ఒక మారు మూల ప్రాంతం , అభివృద్ధి లో వెనుక లో పాతపట్నం నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీకి జీవం పోసి నేనున్నాను అంటూ స్థానికుడుగా కృషి చేసి జిల్లా చిత్ర పటంలో ద్వితీయ స్థానం లో పాతపట్నం నిలిచే లా చేసిన సిరిపురం కృషి అభినందనీయం. ఈ నేపథ్యం లో సిరిపురం బీజేపీ లో చేరిన తర్వాత మొట్టమొదటి సారిగా జరుగుతున్న హైందవ శంఖరారావానికి పెద్దఎత్తున తరలి వెళ్ళ డానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల వారిగా పార్టీ సంస్థాగతం గా పునర్నిర్మాణం కొనసాగుతోంది.నియోజకవర్గం లో మొత్తంమీద రెండు వందలకు పైగా బూత్ లు ఉండగా సాగానికి పైగా బూత్ కమిటీలు నిర్మాణం చేశారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డబ్భై ఏళు ్పూర్తయినా హిందూ దేవాలయాలు స్వతంత్ర్య పొందలేదని, దేవాలయాల్లో అన్యమతస్తులు,ఉద్యోగులుగా, వ్యాపారస్తులుగా పనిచేస్తున్నారని ,దేవాలయాల సంపదలు ఆస్తులు, ఆభరణాలు ,భూములు అన్యక్రాంతమౌతున్నాయని ఆర్ యస్ యస్ విడుదల చేసిన కరపత్రం లో పేర్కొంది. దేవాలయాలు రాజకీయ పునరావాస కేంద్రాలుగామార్చారని, దేవాలయాలు హిందూ సమాజం దాడులకు గురౌతు న్నాయని, వీటి ఆదాయాలనుదేవాలయాల అభివృద్ధి కి వినియోగించ కుండా పాలనా పరమైన కార్యక్రమాలకు రాజకీయపార్టీలువినియోగిస్తున్నాయని ఆర్ యస్ యస్ ప్రచారంచేస్తున్నది. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కోసంపోరాటానికి విజయవాడ లో జనవరి 5 ఏర్పాటు చేస్తున్న హైందవ శంఖరావానికి పాతపట్నం నియోజకవర్గం నుండి బీజేపీ నేత సిరిపురం దండు భారీ ఎత్తున తరలి వెళ్లేందుకు ముమ్మర ఏర్పాట్లు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు తెలియ జేస్తున్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



ఆమదాలవలస, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :ఆర్థిక మేధావి, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం మన దేశానికి తీరని లోటని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజి రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సంతాపు దినాల్లో భాగంగా ఆముదాలవలస నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశాన్ని అగాధపు అంచుల నుంచి అద్భుత ప్రస్థానం,భారతీయ ఆర్థిక వ్యవస్థకు భాగ్య విధాత మన్మోహన్ సింగ్ అన్నారు. ఆర్థికవేత్తగా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ గా, ఆర్బిఐ గవర్నర్ గా , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానిగా భారతదేశంలో చెరగని ముద్ర వేశారని తెలిపారు. దేశంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక రంగాన్ని గాడిన పెట్టారన్నారు. ఆ మహనీయుని మరణం పట్ల దేశవ్యాప్తంగా సంతాప దినాల్లో భాగంగా తాము నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, సువ్వారి రమణ, సనపల వాసుదేవరావు, పప్పల అప్పారావు, పూజారి త్రినాధరావు, శ్రీను ,రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా చంద్రన్న ప్రభుత్వం

ఆమదాలవలస, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :పేదలకు అండగా చంద్రన్న ప్రభుత్వం నిలుస్తుందని టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ చాపర సుధాకర్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో 17వ వార్డు పూజారిపేట లో పింఛన్ల



పంపిణీ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వితంతువులకు, వృద్ధులకు, కళాకారులకు, వికలాంగులకు ప్రతినెలా సకాలంలో సామాజిక పింఛన్లు అందించి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేదోడుగా నిలుస్తున్నారన్నారు. ఒక్క నెల ఏకారణం చేతనైనా పింఛను తీసుకోలేకపోతే ఆనెల పింఛను మొత్తం తిరిగి పొందే సౌకర్యం కల్పించినందుకు ముఖ్య మంత్రి చంద్రన్నకు ధన్యవాదాలు తెలిపారు. జనవరి నెల పింఛన్ ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారులకు అందించడంతో సంక్రాంతి పండగ ముందే వచ్చినట్లు ఉందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తహసిల్దార్ గోవింద

పూసపాటిరేగ, డిసెంబర్ 31 , మేజర్ న్యూస్:- రైతులకు కార్యాలయాలు చుట్టూ తిరిగే శ్రమ లేకుండా, వారికి ఎటువంటి ఖర్చు లేకుండా వారి గ్రామాల్లోనే రైతుల భూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రెవెన్యూ సంస్థలను ఏర్పాటు చేస్తుందని వాటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దారు తాడి గోవిందా అన్నారు. మండలంలోని కృష్ణాపురం, రోలు చొప్పుడి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు తాసిల్దార్ గోవింద ఆధ్వర్యంలో మంగళవారం జరిగాయి. సదస్సులో రైతులు భూ సమస్యలపై పలు అర్జీలను తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. పోతి కేసులతో పాటు జరాయితీ భూముల్లో ఉన్న లోపాలు, ప్రభుత్వ,




దేవాదాయ శాఖకు చెందిన భూములపై కూడా తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానంటూ రైతులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఫ్రీ సర్వేలో జరిగిన లోపాలపై కూడా రైతులతో చర్చించారు. అంతకుముందు రెవెన్యూ గ్రామాలకు చెందిన ప్రభుత్వ, జరాయితి, డిఫారం భూములపై దస్త్రాల వివరాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గణపతి, మాజీ ఎంపీటీసీ మంగం నాగబాబు, మాజీ సర్పంచ్ కొయ్యి ఎల్లన్న రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి రామస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, మోహన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేత్రాల ఏర్పాటుకు అయ్యే ఖర్చును భరించిన నాగబాబు

**ఆర్థిక సాయం చేసిన నాగబాబును అభినందించిన పోలీసులు**

**కృష్ణాపురం కూడలిలో సీసీ కెమెరాలుతో దాత నాగబాబు, పోలీసులు**



పూసపాటిరేగ, డిసెంబర్ 31 , మేజర్ న్యూస్:- నేరాల నియంత్రణకు అడ్డుకట్ట వేయాలన్న సంకల్పంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చాలా వరకు నేరాలను అదుపు పోలీసులు చర్యలు తీసుకున్నారు.తాజాగా కృష్ణాపురం నాలుగు రోడ్ల కూడలిలో వాణిజ్య పరంగా వ్యాపార జోన్ కావడంతో పాటు చింతపల్లి బీచ్ కూడా సమీపంలోనే ఉండడంతో నిఘా నేత్రాల ఏర్పాటు అవసరమని పోలీసులు గుర్తించారు. గతంలో ఈ కూడలి మార్గంలో ఇసుక అక్రమ రవాణా తో పాటు పలుచోరీలు, నేరాలు వంటివి జరిగిన సందర్భాలు చోటు చేసుకున్నాయి. అందులో భాగంగా నిఘా నేత్రాల ఏర్పాటుకు చౌడువాడ మాజీ ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకుడు మంగం నాగబాబు దృష్టికి ఎస్సై దుర్గాప్రసాద్ తీసుకువెళ్లగా అందుకు నాగబాబు స్పందించారు. కృష్ణాపురం నాలుగు రోడ్ల కూడలిలో 8 సీసీ కెమెరాలు అవసరమావగా అందుకు రూ. 51 వేల వ్యయాన్ని నాగబాబు భరించేందుకు ముందుకు వచ్చారు. కూడలిలో ఉన్న నలుదిక్కుల నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడం తో పాటు నిఘా నేత్రాలు సంబంధించిన సిస్టం ను కూడా కృష్ణాపురంలో అందుబాటులో ఉంచడంతో నేర నియంత్రణను పూర్తిగా అదుపు చేయవచ్చునని పోలీసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఏర్పాటు చేసిన మెగా యంత్రాల వలన కృష్ణాపురం నుంచి చింతపల్లి బీచ్ రోడ్డు కి వెళ్లే మార్గంతో పాటు కృష్ణాపురం నుంచి పతివాడకి వెళ్లే రహదారి మార్గం, కృష్ణాపురం నుంచి చౌడువాడ మీదగా కోనయపాలెం కు వెళ్లే రహదారి మార్గం, కృష్ణాపురం నుంచి గోవిందపురం మీదగా మైలాన్ జాతీయ రహదారి వరకు ఈ సీసీ కెమెరాలు నేర నియంత్రణకు ఎంతో తోడ్పడతాయి అని ఎస్సై దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు.

## అపరాల పై రైతులకు అవగాహన

పాల్గొన్న జిల్లా వనరుల కేంద్ర సహయ సంచాలకులు చంద్రశేఖర బాబు

బొబ్బిలి, డిసెంబర్ 31: మేజర్ న్యూస్:ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న అపరాలు, మొక్కజొన్న పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని జిల్లా వనరుల కేంద్ర సహయ సంచాలకులు చంద్రశేఖర బాబు తెలిపారు.ఈ మేరకు మంగళవారం మండలం లోని మెట్టవలస, కృష్ణాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులు తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మన వర్షానికి ఇబ్బంది అయిన మొక్కజొన్న మరి అప్పరాల పంటలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేయడం జరిగింది. వర్షం పడిన తర్వాత నీరు బయటకు తీసి యూరియా పోటాష్ ఎకరానికి 15 కేజీలు చొప్పున వేసుకోవాలని చెప్పడం జరిగినది. అదేవిధంగా ఈరోజు పంటల బీమా పథకం చివరి రోజు కాబట్టి దళితులందరూ కూడా ఎక్కువ సంఖ్యలో పంటల బీమా లో నమోదు చేసుకోవాల్సిందిగా కూడా సూచించడం జరిగినది. అదేవిధంగా మనకి రాబోయేటువంటి కాలానికి అవసరమైన నువ్వుల విత్తనాలు గురించి అదే విధంగా నువ్వు పంట పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగినది.



# పెన్షన్ దారులకు కూటమి ప్రభుత్వం అండ

### -ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆమదాలవలస, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : లబ్ధిదారులు ఇంటికే వెళ్లి ఒక్కరోజు ముందుగానే పెన్షన్ అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం నింపుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్లు టిడిపి కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ,అర్హులయిన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. అందులో భాగంగా ఒక్కరోజు ముందుగానే అర్హులైన లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి గడప వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో పేదలందరికీ సంక్షేమం అందుతుందన్నారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులకు పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అపుస్మా జోన్-1అధ్యక్షుడిగా ఎం.వి.రావు

ఆరిలోవ, డిసెంబర్ 31( మేజర్ న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య సంఘం(అపుస్మా) జోన్-1 అధ్యక్షుడిగా మల్లపురెడ్డి వెంకటరావు(ఎం.వి.రావు) ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.



విజయవాడలో నిర్వహించిన "అపుస్మా" రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో విశాఖపట్నం ఆరిలోవ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, మన్యం పార్వతీపురం,విజయనగరం,శ్రీకాకుళం జిల్లాలు జోన్-1 పరిధిలోకి వస్తాయని ఎం.వి.రావు తెలిపారు.

# 10 వ వార్డు లో నూతన సంవత్సర వేడుకలు

### టిడిపి నాయకులు బలగా సుధాకర్ ఆధ్వర్యంలో....



ఆరిలోవ, డిసెంబర్ 31 (మేజర్ న్యూస్): జీవీఎంసీ, 10వ వార్డు లో తెలుగుదేశం పార్టీ నూతన సంవత్సర వేడుకలు టిడిపి సీనియర్ నాయకులు బలగా సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వార్డు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగు మహిళా నాయకులు,కార్యకర్తలు నూతన సంవత్సరం 2025 అడుగు పెడుతున్న తరుణం లో తెలుగుదేశం కుటుంబ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో బలగ సుధాకర్ కేతా సత్యనారాయణ కె. రమణి కొండమ్మ, మాణిక్యలరావు, వి. యన్ మూర్తి, అప్పారావు, చిన్న మోహన్, వెంకటరమణ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చాలని గ్రామస్తుల ఆందోళన



డుంబ్రిగుడ, డిసెంబర్ 31 మేజర్ న్యూస్:- సాగర పంచాయతీ ఆడపవలస రహదారిలో గుంతలు పూడ్చాలని గిరిజన సంఘం ఆధ్వర్యాన మంగళవారం గిరిజనులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్ర, ఒడిశాకు ప్రధాన రహదారిలో ప్రమాదకరం గా గుంతలు ఏర్పడ్డాయని చెప్పారు. అధికారులు స్పందిం చకపోవడంతో గతేడాది గ్రామస్థులం దరూ కలిసి శ్రమదానంతో గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారి మరింత ప్రమాదకరంగా మారిందని చెప్పారు. ఇటీవల నాలుగు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అడపవలస రహదారిని మరమ్మతు చేసి ప్రమదాల నివారణకు అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవ, ప్రసాద్, సింహాద్రి, సుమిత్, వాహనదారులు పాల్గొన్నారు.

# డుంబ్రిగుడలో పింఛన్ల పంపిణీ

డుంబ్రిగుడ, డిసెంబర్ 31 మేజర్ న్యూస్:-మండల కేంద్రం డుంబ్రిగుడలో కూటమి నాయకులు పింఛన్ల పంపిణీ చేశారు. అరకు పార్లమెంట్ టీఎస్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి అధికారులతో కలిసి ఇంటింటికెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో అవ్వ తాతాల నోముల్లో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. 1న పంపిణీ చేయాల్సిన పించన్లను ముందు రోజే పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే ఘనత దక్కుతోందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజన ప్రజల పక్షపాతి అని ఆయన కొనియడారు.



# జనసేన నేత పీతల మూర్తి యాదవ్ కామెంట్స్



విశాఖ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : 2024 ప్రజా పోరాటాల విజయ సంవత్సరంగా పరిగనిస్తాను2024 సంవత్సరంలో ఎన్నో ప్రజా పోరాటాలు చేశాము... ఆ ప్రజా పోరాటాల ఫలితం...ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు...175 స్థానాలలో...రాష్ట్ర చరిత్రలో మరి ఏ ఇతర పార్టీకి సాధించలేని మెజారిటీలతో కూటమి ఘన విజయం సాధించారు...రాష్ట్ర ప్రజల అదృష్టం ముఖ్యమంత్రి చంద్రబాబు గా, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గా,యువ నాయకుడు నారా లోకేష్ సారధ్యం లో...ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది...వైసీపీ నేతలు అక్రమాలు,అవినీతి పై ప్రజలు విసిగి,పోరాటాలుతో సరైన బదులు చెప్పారు... ఈ ఏడాది పాటు అనేక సమస్యలు అనేక పోరాటాలు విషయంలో సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,లోకల్ అండ్ రీజినల్ చానల్స్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు...ఇక ఎంతో నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి పాలకులుగా చేసిన వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సి ఆర్ జెడ్ నిబంధనలు అతిక్రమించి బీచ్ లో...ఇతర ప్రాంతాలలో దోచుకున్న ఆస్తులు పై పోరాటం చేసాం...వైకాపా ప్రభుత్వం లో రాష్ట్ర మంత్రిగా ఉన్న గుడివాడ అమర్నాథ్ విస్సన్నపేట భూముల మీద పోరాటం చేసాం...

ఎం వి వి పీక్ కోసం మూసేసిన టైకూన్ కూడలి ని నగర ప్రజల సౌకార్యార్థం కోసం పునరుద్దరించాము...జగన్ కు రాజు గురువుగా ఉండి అధికారాన్ని అడ్డం పెట్టుకుని కారు చౌకగా భూములు కొట్టేసిన శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి మీద...15ఎకరాలు భూకేటాయింపు రద్దు...అంశంపై పోరాటం చేసాం...దసపల్ల,ఎన్ సి సి భూముల్లో....మత్స్యకారులు నివసించే పెద్ద జాలరిపేట కు...బిలాల్ కాలనీ,ఎ ఎస్ ఆర్ నగర్ లాంటి మురికివాడలు పేరిట అక్రమంగా వేల కోట్ల రూపాయలు టి డి ఆర్ లు దోపిడీ పై పోరాటం చేసాం...అగనంపూడి టోల్ గేట్ తొలగించడం...విశాఖపట్నం పర్యాటక శాఖ ఆస్తుల ను అప్పనంగా వైసిపి నేతలకు లీజు ఇవ్వడాన్ని వ్యతిరేకించి పోరాటం చేశా...వైసీపీ ప్రభుత్వం లొ ఫ్లోటింగ్ బ్రిడ్జ్ వైఫల్యం...బస్సు బే వైఫల్యం...రైల్వే జోన్ కు భూ కేటాయింపు...అంశాలు మీద పోరాటం చేసాం...ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గం లొ అధ్యక్ష కార్యదర్శులు చేసిన అక్రమాల మీద పోరాటం చేసాం...ఆంధ్ర యూనివర్సిటీ...మాజీ వి సి ప్రసాద్ రెడ్డి అరాచకాల మీద పోరాటం చేసాం....మాజీ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి అసైన్డ్ భూములు వ్యవహారం మీద పోరాటం చేసాం...భోగోలిక వరసత్వ సంపద అయిన ఎర్రమట్టి దిబ్బలు విధ్వంసం పై న్యాయస్థానాన్ని ఆశ్రాయించా...వైజాగ్ ఫిలిం నగర్ క్లబ్ లొ వైసీపీ తొత్తులు అక్రమాలను వెలికితీసాం...వి ఎం ఆర్ డి ఎ మాస్టర్ ప్లాన్ ను ... ఒక బూచిగా చూపించి చేసి ఆరాచకాలను తెలియజేశాం...వైసీపీ నేత ఆడారి ఆనంద్ ... విశాఖ డైయిరీ ని అడ్డం పెట్టుకుని చేసిన అన్ని అక్రమాలను బయటపెట్టి.. శాసనసభ వ్యవహారాల సంఘం వేసే విధంగా చేసాం...జీవీఎంసీ లో జరుగుతున్న అవినీతి అక్రమ వ్యవహారాల మీద పోరాటం చేసాం...పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తి తో ఋషికొండ పై ప్రజా పోరాటం చేసాం...

కేరళలోని కొచ్చి సమీపంలోని మారాడు ఫ్లాట్ల విషయంలో ఇదే తరహాలో మరో సిఆర్‌జెడ్ ఉల్లంఘన కేసులో, సిఆర్‌జెడ్‌ను ఉల్లంఘించి నిర్మించిన భవనాలను కూల్చివేయాలని గౌరవ సుప్రీంకోర్టు ఆదేశించింది...నా దృష్టిలో, మరియు అత్యున్నత న్యాయస్థానం యొక్క సంబంధిత తీర్పు నిబంధనలను ఉల్లంఘించిన రుషికొండ నిర్మాణాలకు కూడా అదే ప్రమాణాన్ని వర్తింపజేయాలి...క్లియరెన్స్ షరతులు మరియు నోటిఫికేషన్‌ను ఉల్లంఘించే నిర్మాణాల భాగాలను గుర్తించాలని మరియు అదే విధమైన కూల్చివేతలకు ఆదేశించాలి...లేని పక్షంలో అత్యున్నత న్యాయస్థానం యొక్క మారాడు ల్యాండ్‌మార్క్ తీర్పు స్ఫూర్తిని ధిక్కరించినట్లు అవుతుంది.నోయిడా ట్విన్ టవర్ లను భారత సుప్రీంకోర్టు నిర్ణయంతో కూల్చివేసారు... ముంబైలోని కొలాబా ప్రాంతంలో ఆదర్శ్ సొసైటీ ఎత్తైన భవనం నిర్మించారు...భారతీయ పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలను కూడా ఉల్లంఘించారు...ఋషికొండ భవనాలు చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని మరో మారు కూటమి ప్రభుత్వాని కోరుతున్నాను...

ప్రతి పోరాటంలో సహకరించిన ప్రజలకు.. ముఖ్యంగా న్యాయ పరంగా సహకరించిన న్యాయమూర్తులకు న్యాయస్థానాలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్న...ఇక మీడియా పరంగా.. అన్ని టెలివిజన్ ఛానళ్లు.. తెలుగు భాష ,జాతీయ పత్రికలు, సోషల్ మీడియా యూట్యూబ్ చానల్స్ జర్నలిస్టులు నాకు ఇచ్చిన సహకారం మర్చిపోలేనిది...

### గంజాయి వినియోగిస్తే

# జీవితం నాశనం

### - భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ
### - నెల్లిమర్లలో పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ




నెల్లిమర్ల, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : యువత గంజాయి వినియోగిస్తే జీవితం నాశనమవుతోందని భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ పిలుపునిచ్చారు. నెల్లిమర్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల, ఆదిత్య విద్యాలయంలో సంకల్పం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగంపై సమిష్టి పోరాటం చేయాలని చెప్పారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ విద్యార్థులతో ప్రధాన రహదారిలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహించిన అవగాహనా సదస్సుల్లో సిఐ మాట్లాడుతూ మద్యపానం, గంజాయి వినియోగం వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని చెప్పారు. విద్యార్థులు, యువత ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని హెచ్చరించారు. ఎవరైనా వినియోగిస్తే తమ దృష్టికి తీసుకురావాలని రామకృష్ణ కోరారు. ఎస్ఐ గణేశ్, ఎంఈఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలల హెచ్ ఎంలు సిహెచ్ ఆనందమూర్తి, వి అమృత, కరస్పాండెంట్ డాక్టర్ వి సూరిబాబు, ఉపాధ్యాయులు శైలజ, సుజాత, భాస్కరరావు, ఆదిత్య, మొయిద, నెల్లిమర్ల బాలికల పాఠశాలల స్కౌట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన చేస్తూ 2025 నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు కలుగజేయాలని, కుటుంబాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా సహాయం పొందుతున్న వర్గాలు వాటిని వినియోగించుకుని ఆర్థిక అభ్యున్నతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నూతన సంవత్సరం మరో మైలురాయి కావాలని ఆమె అన్నారు.

# ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో సీపీ శంఖబ్రత బాగ్చి తనిఖీలు



ఆరిలోవ, డిసెంబర్ 31 (మేజర్ న్యూస్): ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం సాయంత్రం ప్రత్యేక తనిఖీలు చేశారు. 2024 సంవత్సరంలో ముఖ్యమైన కేసుల వివరాలు, సిబ్బంది విధి నిర్వహణ మొదలైన అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# తోటపల్లిలో ప్రధాన వీధిలో పక్కా కాలువ నిర్మాణం

### గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలం వెల్లడి
### 15వ ఆర్థిక సంఘం నిధులతో కాలువ నిర్మాణం
### కాలువ నిర్మాణంతో గ్రామస్తులకు తొలగిన ఇబ్బందులు



గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తోట పల్లి గ్రామపంచాయతీలోని ప్రధాన వీధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల తో పక్కా కాలువ నిర్మాణం చేపడు తున్నారు. గ్రామంలోని ప్రధాన వీధి లో పూర్తిస్థాయి లో పక్కా కాలువలు లేకపోవడంతో పలుచోట్ల మురుగు నీరు నిల్వ ఉంటోంది. ఈమేరకు గ్రామపంచాయతీ అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రధాన వీధిలో పక్కా కాలువ నిర్మాణము చేపట్టడం జరుగుతోందని గ్రామపం చాయతీ సర్పంచ్ ఆవాల సింహాచ లం తెలిపారు. ప్రస్తుతం ప్రధాన వీధి లో నిర్మాణం చేపడుతున్న కాలువ పనులు దాదాపుగా పూర్తికావచ్చా యని చెప్పారు. గ్రామపంచాయతీ అభి వృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో ప్రాధాన్యత క్రమం లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీ పరిధిలో పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరు గుపరచడం జరుగుతుందని సర్పంచ్ సింహాచలం తెలిపారు.

### మంత్రివర్యులు దృష్టికి

# పామాయిల్ రైతుల సమస్యలు

### అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి ఉదయశేఖరపాత్రుడు...
### ఏపీ ఆయిల్ పెడ్ ను ప్రైవేట్ పరం చేస్తే రైతుల నష్టపోతారు
### జిల్లాలో నూతన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషిచేయాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ ను ప్రైవేటీకరణ చేస్తే ఆయిల్ పాం రైతు లు నష్టపోతారని ఈమేరకు ప్రైవేటీ కరణ ప్రతిపాదనను విరమించుకు నేలా చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మ డి సంధ్యారాణికి శ్రీలక్ష్మీ బాలాజీ ఆయిల్ ఫామ్ రైతుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోళ్ల సత్యనారాయ ణ(సత్తి బాబు),ప్రధాన కార్యదర్శి ఎస్ ఉదయశేఖరపాత్రుడులు వినతి పత్రమును అందజేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఆయిల్ ఫెడ్ ను ప్రైవేటీకరించే ప్రయత్నం జరుగుతోందని ఏపీ ఆయిల్ ఫెడ్ విక్రయించే సిపిఓ రేటు పైనే పామాయిల్ గెలలు విక్రయించే రైతులకు ధర చెల్లించడం జరుగు తుందన్నారు. అయితే ఆయిల్ పెడ్ ను ప్రైవేటు పరం చేస్తే ప్రైవేట్ కంపె నీలు చెప్పిన ధర రైతులకు దక్కు తుందని మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అండ్ ఆయిల్ ఫామ్ నిధులతో ఆయిల్ ఫెడ్ కొత్త యూనిట్ నిర్మాణానికి 200 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తే రైతులకు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని తెలి యజేశారు. ఏపీ ఆయిల్ ఫెడ్ ద్వారా జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ప్రధాన కార్యదర్శులు బోళ్ల సత్యనారాయణ, ఉదయ శేఖరపాత్రుడులు మంత్రివర్యులకు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగరాజు





కంచిలి డిసెంబర్ 31: (మేజర్ న్యూస్ ):నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సోంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకలలో అర్ధరాత్రి తర్వాత ఎవరూ రహదారులపై తిరగరాదని మైనర్ లకు వాహనాలు తల్లిదండ్రులు పిల్లలకి ఇవ్వవద్దని, ప్రతి కూడల వద్ద స్పెషల్ డ్రైవ్ చేపట్టి మద్యం తాగే వాహనాలు గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కేకులు కట్ చేసిన లౌడ్ స్పీకర్లు ఉపయోగించిన డ్యాన్సులో నృత్యాలు జరిపిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ విధమైన మందు గుండు సామాగ్రిని గాని మహిళలను యువతలను ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిలపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. మద్యం దుకాణాలు రెస్టారెంట్లు బార్లు హొటల్లో కు ఎటువంటి అనుమతులు లేవని అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఇది గ్రహించి శాంతియుతంగా ఆనందంగా నూతన సంవత్సర వేడుక జరుపుకోవాలని సూచించారు ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని పోలీస్ శాఖ ని సహకరించాలని కోరారు. ముఖ్యమైన రహదారి మార్గాల్లో బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని సిఐ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై పారినాయుడు పాల్గొన్నారు.

# రావుపల్లిలో మేలుకొలుపు కార్యక్రమం

**సూర్యనారాయణశర్మ ,సర్పంచ్ మహేష్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం**

**భజన కీర్తనలు పాడుతూ మేలుకొలుపు...**

**నెలరోజులపాటు మేలుకొలుపు కార్యక్రమం**

గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్‌బీ మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో ధనుర్మాసం సంద ర్భంగా మేలుకొలుపు కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. ఈమేరకు శ్రీఉమా రామలింగేశ్వర స్వామి భజన మండ



ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్య క్రమంను ధనుర్మాసం నెల రోజులు నిర్వహించనున్నారు. మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా ఆయా వీధులలో భజన కీర్తనలు పాడు కుంటూ మేలుకొలుపు కార్యక్రమ ను నిర్వహిస్తున్నారు. మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా భక్తులు అందజేసే విరాళాలను గ్రామంలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ తో పాటు గ్రామంలోని రామాల యాల అభివృ ద్ధికి వినియోగించడం జరుగు తుందని శ్రీఉమారామలింగే శ్వర స్వామి భజన మండలి సభ్యు లు బంకుపల్లి సూర్యనారాయణ శర్మ ,బొంతాడ మహేశ్వరరావు (మహేష్),లు తెలిపారు. 1993 నుంచి ధనుర్మాసం నెలరోజులు మేలుకొలుపు కార్యక్రమంను నిర్వహించడ%శీ% జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భజన బృందం సభ్యులు చింతాడ తవిటా చారి, చింతాడ రుద్రకోటేశ్వరరావు, కుసిరెడ్డి రమేష్, తదితరులు పాల్గొ న్నారు.

# గురుకులం ప్రిన్సిపాల్‌గా కెబిబి రావు



నెల్లిమర్ల, డిసెంబర్ 31, మేజర్ న్యూస్: నెల్లిమర్ల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ కెబిబి రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంజెపిఎపి గురుకులాల సొసైటీ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన ఆయన మళ్ళీ ఇక్కడికే విచ్చేశారు. ఇక్కడ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తించిన శ్రీనివాస్ ఇకపై అధ్యాపకునిగా కొనసాగనున్నారు. ప్రిన్సిపాల్ గా విధుల్లో చేరిన కెబిబి రావును కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక దృష్టి

పార్వతీపురం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :జిల్లాలో మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎస్.వీ. మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి విధిగా శిక్షలు పడేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అటవీ ప్రాంతం గుండా జరిగే రవాణాకు అటవీ శాఖ అడ్డుకట్ట వేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో, విద్యా సంస్థల్లో అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల చెడు ప్రభావాలను వివరించాలని ఆయన ఆదేశించారు.





విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యా సంస్థలలో వినియోగం వంటి అంశాలు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాల పంటలు పండించే వారికి ప్రభుత్వ పథకాలను నిలుపుదల చేస్తామని ఆయన చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రూపు మాపడమే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. వీటిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేసామని, ఈ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు 49 మందిని అదుపులోకి తీసుకున్నామని, 9 వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు.

# మహా మిద్దె తోటల నగరంగా విశాఖ, అడిషనల్ కమిషనార్ సోమన్నారయన

సీతమ్మ దార డిసెంబర్ 31 ( మేజర్ న్యూస్ ): మహా మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం అని జి వి.ఎం.సి అడిషనల్ కమీషనర్ ఆర్. సోమన్నరయన పిలుపు నిచ్చారు. ఎంవిపి కాలనీలోని ఎ ఎస్ రాజా వుమెన్స్ జూనియర్ కళాశాల లో మంగళ వారం ఉదయం కూరగాయ మొక్కల నారు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కూరగాయల మొక్కల నారు పంపిణీ చేసి, ఒక్క సారి వాడి వదిలేసె ప్లాస్టిక్ వద్దెవద్దు అని కోరుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు. దేశీయ విత్తనాలతో కూరగాయలు, ఆకుకూరలు ప్రకృతి ఆధారంగా పంటలు పండించు కోవాలని కోరారు. రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు వినియోగించకుండా పంటలు పండించడం ఆరోగ్యకరమైన విధానం అన్నారు. వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసుకోవాలని కోరారు. కాలుష్య రహిత నగరంగా మన విశాఖను మనమే తీర్చిదిద్దుకుందాం అన్నారు. జివిఎంసి ఉద్యానవనశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ విశాఖ నగరంలోని వారంతా తమ ఇంటి వద్ద కూరగాయలు పండించుకోవాలి అన్నారు. సాధ్యమైనంత వరకూ తమ ఇంటి



మీద, బాల్కనీ లో, ఇంటి చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలలో కూరగాయలు, ఆకుకూరలు పండించాలి అని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలే ఆరోగ్యకరం, దేశీయ విత్తనాలతో పంటలు పండించడం అవసరం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాసు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం అందరికీ అవసరం అని అన్నారు. ఆరోగ్యంగా జీవించడానికి అందరూ కూరగాయలు ఆకుకూరలు పండ్లు పండించేందుకు నేనెందుకు తమ విద్యా సంస్థలో విద్యార్థులకు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం చేత చాలా కాలంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. మన ఇంటి పంట కార్యక్రమం ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం బత్తిలి, వెల్లంకి ప్రాంతాలకు చెందిన వంకాయ, బాపట్ల మిర్చి, నాటు టమాటా మొక్కల నారు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు ఊర్మిళ, సుశీల తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఒక్కసారి వాడి వదిలేసె ప్లాస్టిక్ వద్దెవద్దు, మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చి దిద్దుదాం అని నినాదాలు పలికారు.

## పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయాలి

**-ఎంఈఓలు సూర్యనారాయణమూర్తి, విజయ్ కుమార్**



నెల్లిమర్ల, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు కృషిచేయాలని ఎంఈఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్ కుమార్ సూచించారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాలలో ఎస్ ఎంసి కమిటీ సభ్యులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి కమిటీలు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పాఠశాలలను తీర్చిదిద్దడానికి సహకరించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఏ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. రిసోర్స్ పర్సన్లుగా వాసు, రాజు, కిరణ్ వ్యవహరించారు.

## పాయకరావుపేట మండలంలో ఉన్న కాపులకు తూర్పు కాపు ధ్రువపత్రాలు మంజూరు చేయాలి

**రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్**





పాయకరావుపేట డిసెంబర్ 31 మేజర్ న్యూస్. పాయకరావుపేట నియోజకవర్గం పాయకరావుపేట మండలంలో ఉన్న కాపులను తూర్పు కాపులుగా గుర్తించి బి.సి డి ధ్రువపత్రాలు మంజూరు చేయాలని రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్, తూర్పు కాపు మండల అధ్యక్షుడు దనిశెట్టి తిరుమలేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాయకరావుపేటలో జరిగిన రెవెన్యూ సదస్సులో అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉత్తరాంధ్ర ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలోని కాపులను ప్రభుత్వం తూర్పు కాపులుగా గుర్తించి బీ.సీ డీ ధ్రువపత్రాలను మంజూరు చేస్తుందని పాయకరావుపేటలో ఉన్న కాపులు కూడా తూర్పు కాపులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

# పేదల ఆనందమే ప్రభుత్వ ధ్యేయం

**నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**

పార్వతీపురం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : పేదల ఆనందమే ప్రభుత్వ చేయమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కొత్తవలస ఏడో వార్డులో ఆయన పాల్గొన్నారు ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధాప్య, వితంతు దివ్యాంగులకు పింఛన్లు ప్రభుత్వం అందజేస్తుందిన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా ఒకటో తేదీ కంటేముందుగానే పింఛన్లు పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. నూతన సంవత్సర సందర్భంగా పేదల ముఖంలో ఆనందం చూసేందుకు ముందుగానే పింఛన్లు



అందించి వారి అవసరాలు తీర్చే విధంగా ఆలోచన చేయడం చంద్రబాబు నాయుడు యొక్క లక్ష్యమని ప్రజల తర్వాతే ఆయనకి ఏదైనా అని ఎమ్మెల్యే అన్నారు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని కొత్త సంవత్సరంలో సద్వినియోగం చేసుకొని అంత ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బిజెపి నాయకులు ద్వారపరెడ్డి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# మంచి సమాజ నిర్మాణం ఉపాధ్యాయులతోనే సాధ్యం

**నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**

పార్వతీపురం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :ఎక్కడైనా సరే మంచి సమాజ నిర్మాణం ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పుత్తూరు ఉపాధ్యాయులు కోట వెంకటరమణ పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని ఎమ్మెల్యే అన్నారు. విద్యాభివృద్ధి కోసం వెంకటరమణ గారు ఎంతో కృషి చేశారని ఆయన సేవలు భవిష్యత్ తరానికి ఆదర్శమని ఎమ్మెల్యే కొనియాడారు విశ్రాంతి సమయంలో సామాజిక కార్యక్రమాల్లో తమ వంతు పాత్ర పోషించి మంచి సమాజ నిర్మాణానికి సూచనలు సలహాలు ఇచ్చి యువతను తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోరారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రక్తహీనత రహిత జిల్లాగా పార్వతీపురం లక్ష్యం

పార్వతీపురం, డిసెంబరు 31, మేజర్ న్యూస్ :నూతన సంవత్సరంలో జిల్లాను రక్తహీనత నుంచి విముక్తి కల్పించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2024 సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలను, 2025లో నూతన ప్రణాళికలను తెలియజేశారు. రక్తహీనత నియంత్రణపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించిం దన్నారు. గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, గర్భిణులను దత్తత తీసుకునేందుకు దత్తత అధికారులను నియమించినట్లు తెలిపారు.



స్థానికంగా లభించే ఆహారం, జీవనశైలి అలవాట్లను మార్చుకోవడం ద్వారా రక్తహీనతను నియంత్రించేందుకు అనుసరించాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కొన్ని అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఎక్కువగా కనిపిస్తోందని ఆయన తెలిపారు. రక్తహీనతను నియంత్రించేందుకు స్వచ్ఛందంగా విరాళం ఇవ్వవచ్చుని జిల్లాలో "బాలిక శిశు అభివృద్ధి నిధి" (ఖాతా నం.069901000332, కోడ్: 0000701) ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. జిల్లా యంత్రాంగం విద్య, మాతృ,శిశు మరణాల రేటు, గృహాల నిర్మాణం, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిందని చెప్పారు. గుమ్మలక్ష్మీపురం, సాలూరులో గర్భిణీ స్త్రీల వసతి గృహంతో పాటు సీతంపేటలో కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సాలూరు మండలం తోణం పీహెచ్‌సీ కారడవలసలో కంటైనర్ ఆధారిత ఆసుపత్రులు (గిరి వైద్య ఆరోగ్య కేంద్రం) జిల్లాలోనే తొలిసారిగా ప్రారంభించామని చెప్పారు. ఇది రాష్ట్రంలో తొలిసారి అని ఆయన వివరించారు. కురుపాం నియోజకవర్గంలో రెండు, పాలకొండ నియోజకవర్గంలోని భామిని మండలంలో ఒకటి రాబోయే వారంలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

అనకాపల్లి, డిసెంబర్ 31 : జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన చేస్తూ 2025 నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు కలుగజేయాలని, కుటుంబాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం



అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా సహాయం పొందుతున్న వర్గాలు వాటిని వినియోగించుకుని ఆర్థిక అభ్యున్నతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నూతన సంవత్సరం మరో మైలురాయి కావాలని ఆమె అన్నారు.

# పండగ పూట పస్తులే

**వెలుగు గ్రామ సంఘ సహాయకుల ఆవేదన**

రావికమతం డిసెంబర్ 31 మేజర్ న్యూస్: పండగ పూట పస్తులు తప్పలేదని వెలుగు గ్రామ సంఘ నాయకులు (వి ఓ ఏ ) లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో వివిధ గ్రామాలలో డ్వాక్రా గ్రామ సంఘాలలో 57 మంది విఓఏలు పనిచేస్తున్నారు. వీరికి గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ ( సెర్ఫ్ ) నుంచి నెలకు ఎనిమిది వేల రూపాయల గౌరవ వేతనం చెల్లిస్తుంది. ఈ వేతనం తక్కువే అయినప్పటికీ సీనియార్టీ ప్రాతిపదికనైన ప్రభుత్వ ఉద్యోగులుగా





గుర్తిస్తారన్నా ఆశతో విఓఏలు పని చేస్తున్నారు. నామమాత్రపు వేతనం కూడా ప్రతినెల ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు విఓ ఏ లు నేటి దినపత్రిక సూర్య వద్ద వాపోయారు. గడచిన 8 నెలలుగా తమకు గౌరవ వేతనం ఇవ్వలేదని సంక్రాంతి కైనా ఇస్తారని ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు .

## జలజీవన్ మిషన్ పథకంలో నిర్మాణాలు కొనసాగని పనులకు టెండర్ రద్దు?



రావికమతం డిసెంబర్ 31 మేజర్ న్యూస్ : జల జీవన్ మిషన్ పథకం లో భాగంగా కొనసాగని పనులకు టెండర్ రద్దు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందయని మండల గ్రామీణ నీటి సరఫరా విభాగ ఏఈ భగవంతు రావు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా మండలంలో 86 హేమలెట్లు లలో ఇంటింటి కొళాయిలు ఏర్పాటుకు 36 కోట్లు నిధులు మంజూరయ్యాన్నారు. ఈ పనులు నిర్మాణానికి కాంట్రాక్ట్ పొందినవారు ఈ ఏడాది నవంబర్ 30లోగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు 16 కోట్ల విలువైన 22 పనులు మాత్రమే కాంటాక్ట్ లో పూర్తి చేశారని చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా వచ్చే ఏడాది జూన్ నెల కొరకు మంజూరైన మహిళల పనులు పూర్తి చేయాలని గడువు ఇచ్చిందని తెలియజేశారు. ఈ గడువులోగా కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ నిబంధనలో అతిక్రమించిన వారి కాంట్రాక్టు రద్దు చేసే అధికారం కూడా ప్రభుత్వానికి ఉందని ఆయన హెచ్చరించారు.

## పెన్సిల్స్, పుస్తకాలు అందజేత

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 31, (మేజర్ న్యూస్): నూతన సంవత్సర సందర్భంగా తోటపల్లి టెంపుల్స్ అభివృద్ధి సేవా ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యేకి పెన్సిల్స్, పుస్తకాలు అందజేత. నూతన సంవత్సరం సందర్భంగా ముందుగా తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వారు భోకెలు,సాల్వలు కాకున్నా పుస్తకాలు, పెన్నలు, పెన్సిల్స్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కి ముందుగా అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తోటపల్లి దేవస్థానం ప్రచార రథం చూసి అభినందించి ఎమ్మెల్యే జగదీశ్వరి మల్లాడుతూ, నేను ప్రచారానికి,దాతలు నుండి విరాళాలు సేకరించడానికి వస్తానని, సహకరిస్తాను అని అన్నారు. ఈ మేరకు తోటపల్లి దేవాలయాల ట్రస్ట్ తరుపున ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి దేవాల యాల ట్రస్ట్ సభ్యులు డి.పారినాయుడు, ద్వారపు రెడ్డి ధనుంజయ నాయుడు, జి. హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.



## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



గొలుగొండ మేజర్ న్యూస్. ఎదుటి వాళ్ళ ప్రాణాలు నిలిపే రక్తదానం చేయడానికి యువత ముందుకొచ్చి ఆదర్శవంతంగా నిలవాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం ఏటి గైరంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ స్వర్గీయ నల్లబెల్లి నూకరాజు మొదటి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నూకరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఎన్ని బాలులు అర్పించారు ఈ. సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రమాద సంఘటన లోను గర్భిణీలకు ప్రసవ సమయంలో రక్తం అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఏర్పడుతుందని అలాంటి సమయాలు రక్తదానం చేసి ఎదుటివారి ప్రాణాలు నేర్పేందుకు యువత యువకులు ముందుకు రావలసిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 26 మంది రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు గ్రామ యువత తెలుగుదేశం పార్టీ నాయకులు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నల్లబెల్లి నూకరాజు కు ఘనమైన నివాళులు అర్పించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



డిసెంబర్ 31, గుమ్మలక్ష్మీపురం (మేజర్ న్యూస్) : కురుపాం మండలం, గుమ్మ పంచాయతీ మరియు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను కురుపాం ఎమ్మెల్యే తొయక జగదీశ్వరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేసిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలు ముసలి వాళ్లు వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ లను పంపిణీ చేస్తుందని అన్నారు.

## స్టేట్ హైవేలుగా రెండు ప్రధాన రహదారులు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ , డిసెంబరు 31 : జిల్లాలోని రెండు ప్రధాన రహదారులను రాష్ట్ర రహదారులుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు చేస్తూ, సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టులను రూపొంది స్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. విజయనగరం- పాలకొండ (72 కిలోమీటర్లు) రహదారితోపాటు, నెల్లిమర్ల-రణస్థలం(28 కి.మీ) రహదారిని కూడా స్టేట్ హైవేగా ప్రతిపాదించినట్లు తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ప్రగతిపై కలెక్టర్ తమ ఛాంబర్లో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గుంతలు లేని రహదారులే లక్ష్యంగా జిల్లాలో 884 కిలోమీటర్ల మరమ్మతులకు 176 పనులను ప్రతిపాదించడం జరిగిందని, ఇప్పటివరకు 31 పనుల్లో 259 కిలోమీటర్ల మేర మరమ్మతు పూర్తి అయ్యిందని తెలిపారు. మిగిలినవి ప్రగతిలో ఉన్నాయని చెప్పారు. పనులను వెంటవెంటనే పూర్తి చేయడంతోపాటు, బిల్లులను కూడా త్వరితగతిన అప్లోడ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ కాంతిమతి, ఈఈ ఎం.జేమ్స్, డిఈలు, జెఈలు పాల్గొన్నారు.

# టెండర్ రద్దు చేయాలి





విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : ఈరోజు 92వ రోజు పోర్ట్ జి జే హాస్పిటల్ ప్రైవేట్‌కి ఇవ్వొద్దని టెండర్ రద్దు చేయాలని సీఐటీయూ పోర్ట్ కార్మికసంఘాల సారథ్యంలో జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి కామ్రేడ్ వి ఎస్ పద్మనాభరాజు మాట్లాడుతూ హాస్పిటల్ ఖర్చుల ను తగ్గించి మెరుగైన వైద్యం అందించడానికి కార్పొరేట్ చేస్తున్నాం అన్న మాట పచ్చి అబద్ధం విలువైన హాస్పిటల్ భూములను చవగ్గా కాజేయడానికే అన్నారు. 92 రోజులుగా అన్ని యూనియన్స్ పోరాటం చేయబట్టే హాస్పిటల్ టెండర్స్ వేయడానికి జంకుతున్నారు. సుమారు 40వేల మంది ఆరోగ్యాలతో యాజమాన్యం చెలగాటం ఆడాలని చూస్తుంది. గతంలో మనకు అనుభవం వుంది ప్రైవేట్ వారు మనకు సేవ చేయాలని ఎందుకు చూస్తారు లాభాలు గురుంచి చూస్తారు కానీ మనకి మెరుగైన వైద్యం అందిస్తారన్నది కలలో కూడా జరగదు. మన పోర్ట్ ప్రతి సంవత్సరం వందల కోట్లు లాభాలను అర్జిస్తుంది మేనేజ్మెంట్ అనుకున్నట్టు వందల కోట్లు పెట్టుబడి పెట్టకుండా ప్రతి సంవత్సరం కొద్దిగా కొద్దిగా మానకొచ్చిన లాభాలతోనే నిపుణులైన డాక్టర్స్,సిబ్బంది మరియు అధునాతన వైద్య పరికరాలు కొనుగోలు చేసి అభివృద్ధి చేయవచ్చును. మన హాస్పిటల్ ను అమ్మేసే అభివృద్ధి కాకుండా నిలబెట్టే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకొనే వరకు మా ఈ పోరాటం ఆగదని అన్నారు. కాబట్టి పోర్ట్ హాస్పిటల్ ప్రైవేట్ చేసే టెండర్లు రద్దు చేసి పిపిపికి ఇవ్వమని మన చైర్మన్ గారు మరియు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని లేకుంటే ఈ ఉద్యమం ఇంకా ఉద్రుతం చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ రోజు నిరసన లో కె.సత్యనారాయణ, వి ఎన్ మూర్తి, కేస్ కుమార్ రాఘవులు విజయకుమార్ నాయుడు ప్రభుదేవా, అన్నపూర్ణ, బాలకృష్ణ లక్ష్మీ,దేవి నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు





గొలుగొండ మేజర్ న్యూస్. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. మంగళవారం గొలుగొండ మండలం కొమిర లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులు దివ్యాంగులకు, వితంతువులకు ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల 78, వేల మందికి నెలకు2,700 కోట్లు కోట్ల రూపాయలు అందిస్తుందని అన్నారు. అలాగే అనకాపల్లి జిల్లాకు 2, లక్షల 58, వేలమందికి 127 కోట్లు ఖర్చుతో పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వము రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని చంద్రబాబు పాలన అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని దీంతో ప్రజల యొక్క మన్ననలు పొందుతున్నామని అన్నారు. అనంతరం. కొమిర గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు, ప్రహరి నిర్మాణానికి ఎనిమిది లక్షలు, స్మశానానికి 10 లక్షలు, గత ఆరు నెలలలోనే నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. గొలుగొండ మండలంలో 145 రోడ్లకు ఏడు కోట్ల 11 లక్షలతో రోడ్లు కు నిధులు ఇచ్చామని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ రమణ తాసిల్దార్ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూరి చంద్ర. తెలుగు యువత అధ్యక్షుడు కర్రి నాయుడు. ఎంపీటీసీ చింతల కాంతం. టిడిపి నాయకులు కొల్లు సత్తిబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

- ఒక్క సారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దెవద్దు
- దేశీయ విత్తనాలతో కూరగాయలు, ఆకుకూరలు పండించు కోవాలి
- వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసుకోవాలి
- కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం
- ఆర్ సోమన్నారయణ, అడిషనల్ కమిషనర్, జివిఎంసి



విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : మహా మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం అని జి విఎంసి అడిషనల్ కమిషనర్ ఆర్ సోమన్నారయణ పిలుపునిచ్చారు. ఎంవిపి కాలనీలోని ఎ ఎస్ రాజా వుమెన్స్ జూనియర్ కళాశాల లో మంగళవారం ఉదయం కూరగాయ మొక్కల నారు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కూరగాయల మొక్కల నారు పంపిణీ చేసి, ఒక్క సారి వాడి వదిలేసె ప్లాస్టిక్ వద్దెవద్దు అని కోరుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు. దేశీయ విత్తనాలతో కూరగాయలు, ఆకుకూరలు ప్రకృతి ఆధారంగా పంటలు పండించు కోవాలని కోరారు. రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు వినియోగించకుండా పంటలు పండించడం ఆరోగ్యకరమైన విధానం అన్నారు. వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసుకోవాలని కోరారు. కాలుష్య రహిత నగరంగా మన విశాఖను మనమే తీర్చిదిద్దుకుందాం అన్నారు.

జివిఎంసి ఉద్యానవనశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ విశాఖ నగరంలోని వారంతా తమ ఇంటి వద్ద కూరగాయలు పండించుకోవాలి అన్నారు. సాధ్యమైనంత వరకూ తమ ఇంటి మీద, బాల్కనీ లో, ఇంటి చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలలో కూరగాయలు, ఆకుకూరలు పండించాలి అని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలే ఆరోగ్యకరం, దేశీయ విత్తనాలతో పంటలు పండించడం అవసరం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాసు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం అందరికీ అవసరం అని అన్నారు. ఆరోగ్యంగా జీవించడానికి అందరూ కూరగాయలు ఆకుకూరలు పండ్లు పండించేందుకు నేనెందుకు తమ విద్యా సంస్థలో విద్యార్థులకు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం చేత చాలా కాలంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. మన ఇంటి పంట కార్యక్రమం ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం బత్తిలి, వెల్లంకి ప్రాంతాలకు చెందిన వంకాయ, బాపట్ల మిర్చి, నాటు టమాటా మొక్కల నారు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు ఊర్మిళ, సుశీల తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దెవద్దు, మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చి దిద్దుదాం అని నినాదాలు పలికారు.

## ముఖ్యమంత్రిగా బాబును చూడడం 2024లో ఆనందాన్నిచ్చింది

### ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు



రావికమతం డిసెంబర్ 31 మేజర్ న్యూస్: అనుభవిజ్ఞులు, దార్శనికుడు, పేదరికం లేని సమాజం పవిత్ర లక్ష్యంగా తీసుకున్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం 2024 లో ఆనందాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన నేటి దినపత్రిక సూర్య తో మాట్లాడుతూ రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీ చేరిన నాటి నుంచి చంద్రబాబు నాయుడు ను అభిమానించే వ్యక్తులలో తాను ముందు వరసలో ఉంటానన్నారు. బాబును ముఖ్యమంత్రిగా చూడాలన్న ఆకాంక్ష 2024లో తనకు నెరవేరిందిఅన్నారు. దీనికన్నా వేరొక సంతోషదాయకమైన సంఘటన వ్యక్తిగతంగా తనకు లేదన్నారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరుగమనం కారణంగా నియోజకవర్గంలో వివిధ గ్రామాలను కలుపు ప్రధాన రహదారులను అభివృద్ధి చేయలేకపోతున్నామన్న బాధ తనను వెంటాడుతుందన్నారు. 2025 లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదుటపడి రహదారులు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో రక్తహీనత వ్యాధిగ్రస్తులకు పెన్షన్ పంపిణీ

కొయ్యూరు డిసెంబర్ 31 మేజర్ న్యూస్: ఎన్టీఆర్ భరోసా సంక్షేమ పెన్షన్ల పంపిణీలో భాగంగా కూటమి ప్రభుత్వం కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామంలో సికిల్ సెల్ ఎనీమియా (రక్తహీనత)తో బాధపడుతున్న ఇద్దరికీ, ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ మంజూరు చేసింది. ఇందులో భాగంగా స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం చేతులు మీదుగా మంగళవారం పెన్షన్ దారులు పీతా హర్షవర్ధన్, పప్పుల అలన్య లకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు పెన్షన్ అందజేశారు. ఇకపై ప్రతినెల ఒకటవ తేదీనాటికి పదివేల రూపాయలు చొప్పున ఇద్దరికీ పెన్షన్ అందుతుందని కూటమి నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, సీనియర్



నాయకుడు ఎలమంచిలి వరహాల బాబు, జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు మేడి బోయిన చక్కరావు ( చిన్న), జనసేనపార్టీ బూత్ చైర్మన్. సాగిన బుజ్జి బాబు, మహిళా అధ్యక్షురాలు సెగ్గే సాయి భావన జయంతి , పీట సుధీర్, సీనియర్ నాయకులు శేషుబాబు, వైసిపి వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ,సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు, పంచాయతీ సెక్రటరీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఏ ఎల్ పురం సర్పంచ్, జిల్లా వైసీపీ మహిళ అధ్యక్షురాలు లోచల సుజాత



గొలుగొండ మేజర్ న్యూస్. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు జిల్లా అధ్యక్షురాలు, మేజర్ పంచాయతీ ఎ ఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత తెలిపారు. మంగళవారం స్థానిక విలాకర్లతో మాట్లాడుతూ 20 24 లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని రానున్న 20 25 సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రానున్న కాలంలో జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాలన్నదే ప్రజలందరూ లక్ష్యంగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# ప్రణాళికాబద్ధంగా పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామక ప్రక్రియ

### - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం క్రైం , మేజర్ న్యూస్ : స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించినఅభ్యర్థులకు జిల్లాలో 2వ రోజు చేపట్టిన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ డిసెంబరు 31న పూర్తయ్యాయనిజిల్లా ఎస్పీ వకుల్ జిందల తెలిపారు.డిసెంబరు 31న ప్రారంభమైన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది అభ్యర్థులు హాజరుకావాల్సిఉండగా, 320 అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు. నియామకాల ప్రక్రియవేకువజామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియుపి.ఈ.టి. పరీక్షలు మద్యాహ్నం 2 గంటలకే పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ స్వయంగా పర్యవేక్షించారు.అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం,అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్నఅభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమతించామన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యంకలిగిన డిజిటల్ ఇక్విప్మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, ఛాతీ విస్తీర్ణం కొలతలు నిర్వహించి, అర్హత సాధించినఅభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించారు.అభ్యర్థులకు ముందుగా 1600 మీటర్ల పరుగును నిర్వహించి, నిర్ధిష్ట సమయంలో పరుగును పూర్తి చేసినఅభ్యర్థులకు 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ నిర్వహించారు. ఈవెంట్స్ లో విజయం సాధించిన అభ్యర్థుల ఒరిజినల్‌సర్టిఫికేట్స్ ను కంపూటర్లలో నిక్షిప్తం చేసి, పి.ఈ.టి. పరీక్షల్లో ఉత్తీర్ణులు అయినట్లుగా మెమోరాండంను జారీ చేస్తున్నట్లుగాజిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఆధునిక సాంకేతికతను వినియోగించి, సిసి కెమెరాలపర్యవేక్షణలో జరుగుతున్నాయన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి. మోసగించే వ్యక్తుల పట్ల అభర్థుఅప్రమత్తంగా ఉండాలని, అటువంటి వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్యర్థులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు.ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, డిఎస్పీలుయూనివర్స్, ఎం.వీరకుమార్, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు, కే. థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, పలువురుపలువురు సిఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.


# పేదవారికి ఆసరాగా ఎన్టీఆర్ భరోసా ఫించన్‌లు

### ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్)

**నూతన సంవత్సరం సందర్భం గా ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ...**

**పేదలకు కూటమి ప్రభుత్వం భరోసా ఎంపీటీసీ సభ్యులు సుమన్...**

గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్: ప్రతీ నెల ప్రభుత్వం అంద జేస్తున్న ఎన్టీఆర్ భరోసా ఫించన్ లు పేదవారికి ఆసరాగా వుంటుందని



మండల పరిధిలోని రావివలస ఎంపి టిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. మండల పరిధి లోని రావివలస గ్రామంలో మంగళ వారం ఎన్టీఆర్ భరోసా ఫించన్ లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ టీసీ సభ్యులు కోట భరత్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందే పింఛన్ల ను పంపిణీ చేస్తుంటే వృద్ధులు , పేదల, కళ్ళల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పేదల పెన్నిధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మూడు వేల రూపాయ లు పించన్ ను నాలుగు వేల రూపా యలకు పెంచడం జరిగిందన్నారు. మాజీ ఎంపీపీ కోట గౌరి మాట్లాడు తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్నప్పటికీ వృద్ధులు, పేదల, సంక్షే మం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు పింఛన్లను పెంపుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమం లో గ్రామపంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, తెలుగుదేశం పార్టీ నాయ కులు చౌక్కాపు దామోదరనాయు డు, గ్రామపంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

# జోన్ 5 టౌన్ ప్లానింగ్ సెక్రటరీల అత్యుత్సాహం

### అన్ని వార్డుల సెక్రటరీలు ఐక్యం

విశాఖపట్నం, మేజర్ న్యూస్: జీవీఎంసీ 53 వ వార్డు పరిధిలోని గల పంజాబ్ హెూటల్ జంక్షన్ గ్రీన్ గార్డెన్స్ వద్ద ఉన్న గ్రీన్ బెల్ట్ ఏరియాలో చిరు వ్యాపారుల పై జీవీఎంసీ సిబ్బంది ఇరుచుకుపడ్డారు. గ్రీన్ బెల్ట్ లో వ్యాపారాలు చేసుకోవడం నిషిద్ధమని జీవీఎంసీ కమిషనర్ నిషేధించడంతో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తమదైన శైలిలో బడా వ్యాపారులను వదిలిపెట్టి చిరు వ్యాపారులపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. గ్రీన్ బెల్ట్



ఏరియను ఆక్రమించుకొని నర్సరీ వ్యాపారం, గోశాల, కార్లు షోరూం లు నడుపుతున్న అలాంటి బడా వ్యాపారస్తులను విడిచిపెట్టి చిరు వ్యాపారులపై దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చిరు వ్యాపారుల దుకాణాలను అక్కడనుండి తొలగించవద్దని ప్లానింగ్ సెక్రటరీల కు, ఇతర జీవీఎంసీ అధికారులకు చెప్పిన ఎమ్మెల్యే మాటని బేఖాతర్ చేస్తూ దుకాణాల తొలగింపును చేపట్టారు. ఆ వార్డు ప్లానింగ్ సెక్రటరీ ఇతర వార్డులకి చెందిన ప్లానింగ్ సెక్రటరీ లను తొలగింపు వద్దకు పిలిపించి వారి సహాయంతో దుకాణాలను తానే కమీషనర్ అన్న రీతిలో దుకాణాల తొలగింపును చెప్పటారు. దీనిపై సూర్య ప్రతినిధి వివరణ కోరగా గ్రీన్ బెల్ట్ లో ఉన్న దుకాణాలను తొలగించమని కమిషనర్ ఆదేశాలు ఇచ్చారని, ఆ ఆదేశాలను తాము తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రీన్ బెల్ట్ ను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న కార్ల షోరూం, గోశాల, నర్సరీలు నిర్వహిస్తున్న వారినీ ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించగా వాళ్లంతా బిగ్ షార్క్లు, వారి జోలికి మేము ఇప్పుడు వెళ్ళలేము తర్వాత వీలు చూసుకుని నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ గ్రీన్ బెల్ట్ తొలగింపులో జోన్-5 పరిధిలోనీ కొన్ని సచివాలయాల ప్లానింగ్



సెక్రటరీలు ఈ చిరు వ్యాపారుల తొలగింపు ప్రక్రియలో పాల్గొన్నారు. మరోవైపు చిరు వ్యాపారులు మాత్రం గత 40 సంవత్సరాల నుండి ఇక్కడే వ్యాపారం చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నామని, ఇప్పుడు జీవీఎంసీ వారు వచ్చి ఖాళీ చేయమంటే తాము ఎక్కడికి వెళ్లాలని అన్నారు. ప్లానింగ్ సెక్రటరీలు నిత్యం వారి సచివాలయాలు పరిదిలో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరిగినా వాటిపై ఎంత మంది ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా భవనాల యజమానుల నుండి తీసుకున్న మామూళ్ల మత్తులో ఉండి వారు విధులను విస్మరిస్తున్నారని, ఇటువంటి చిరు వ్యాపారులపై తొలగింపు మాత్రం ఒంటి కాలుపై లేచి ఈ ప్లానింగ్ సెక్రటరిలంతా తమ అధికార దర్పాన్ని ప్రదర్శించడం కొసమెరుపు.

# రాష్ట్రంలో 65 లక్షల మందికి ప్రతినెలా ఫించన్లు

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ , డిసెంబరు 31 :దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కంటే మన రాష్ట్రంలోనే సామాజిక ఫించను మొత్తాలు అధికంగా ఇస్తున్నామని రాష్ట్ర సెర్ప్, ఎన్.ఆర్.ఐ.వ్యవహారాలు, చిన్న,మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క నెల ఫించను తీసుకోకపోయినా ఆ ఫించను రద్దయ్యేదని, అయితే ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు మానవత దృక్పథంతో ఆలోచించి వలసలు వెళ్లి వుంటున్న కుటుంబాలను దృష్టిలో వుంచుకొని మూడు నెలల ఫించను ఒకేసారి తీసుకునే అవకాశం కల్పించారని చెప్పారు. ఈ నెలలో 80వేల మందికి మూడు నెలల ఫించను మొత్తం ఒకేసారి అందిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా భర్త ఫించను పొందుతూ మరణిస్తే ఆ కుటుంబం ఏడాదిపాటు ఫించను మంజూరుకోసం వేచి వుండాల్సి వచ్చేదని, అయితే ఫించను పొందుతున్న భర్త మరణించిన వెంటనే అతని భార్యకు ఆ ఫించను మంజూరుచేసేలా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ నెల నుంచి రాష్ట్రంలో 5 వేల మందికి భర్త చనిపోయిన మహిళలకు ఫించను అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఫించను మొత్తంవల్ల కుటుంబం ఆర్థిక స్థితి కొంతైనా మెరుగుపడుతుందనే భావనతో ఇతరులపై ఆధారపడవలసి వున్నవారికి ఫించను మొత్తాలు మంజూరు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి ప్రతినెలా సామాజిక పించన్లు వారి ఇంటికే వెళ్లి అందిస్తున్నామని వెల్లడించారు.విజయనగరం రూరల్ మండలం జొన్నవలస, నగరంలోని 38వ వార్డు పరిధిలో బొబ్బాదిపేట ప్రాంతాల్లో ఎన్టీఆర్ సామాజిక భరోసా ఫించను పంపిణీ కార్యక్రమాల్లో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతి, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్వినితో కలసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. సమాజంలో పేదలకు మెరుగైన స్థాయిని కల్పించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని చెప్పారు. మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ దేశంలోనే మొదటి స్థానంలో నిలిపే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు.శాసనసభ్యులు అదితి గజపతి మాట్లాడుతూ ప్రతి మహిళకు సాధికారిత కల్పించడం కోసం మహిళలు ఇంటి నుంచే ఉద్యోగం చేసి ఆదాయం సంపాదించేలా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్ రూ.30తో ప్రారంభించిన ఫించను పథకాన్నిరాష్ట్ర ప్రభుత్వం నేడు రూ.4000 ఇచ్చే దిశగా అమలు చేసిన ఘనత ఎన్.డి.ఏ. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి దక్కుతుందని చెప్పారు.తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పాలవలస యశస్విని మాట్లాడుతూ ప్రతినెలా పండుగగా ఫించను మొత్తాల పంపిణీని కూటమి ప్రభుత్వం చేపడుతోందని చెప్పారు. జొన్నవలసలో పతివాడ సన్యాసిరావు అనే విభిన్నప్రతిభావంతునికి, గెద్ద అప్పలకొండ అనే వితంతు మహిళకు, బోద నరసింహులు అనే వృద్ధునికి, అట్టాడ రవితేజ అనే యువకునికి వైద్య ఫించను, చుక్క



అప్పయ్యమ్మ అనే మహిళకు వృద్ధాప్య ఫించను మొత్తాలను వారి ఇళ్లకు వెళ్లి మంత్రి కొండపల్లి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతి తదితరులు అందజేశారు.నగరంలోని 38వ వార్డులో పర్యటించిన మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే అదితి, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పాలవలస యశస్విని తదితరులు నేమాల రామారావు కు వృద్ధాప్య ఫించను, కూన జానకి అనే మహిళకు వితంతు ఫించను, షేక్ ఇషాక్‌కు వృద్ధాప్య ఫించను మొత్తాలను వారి ఇళ్ల వద్ద అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ ఏ.కళ్యాణచక్రవర్తి, మునిసిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

### - జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం బ్యూరో , మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలఅమలు లో కూటమి ప్రభుత్వం విఫలమైందని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. మంగళవారం జడ్పీ చైర్మన్ ఛాంబర్ లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆరునెలలు పాలనలోనే ప్రజలు వైసీపీ పాలనకు కూటమి ప్రభుత్వం పాలనను బేరీజు వేసుకుంటున్నారని , పైపెచ్చు పదిహేను వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు మోపారని తీవ్రంగా విరుచుకుపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు లో కేవలం పింఛన్లు మంజూరు, గ్యాస్ సిలిండర్ల ను అరకొర గా అమలు చేయడం చూస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరు ఇలాగే ఉంటుందని గత రోజులు గుర్తు కు వచ్చాయని విమర్శించారు. విద్య, వైద్యం, గాలికి వదిలేశారు, డయేరియా మరణాలు వైద్యం ఏవిధంగా ఉందో పేద ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. నూతన సంవత్సర లో



నైనా ప్రజలు కి ఇచ్చిన హామీలఅమలు చేయాలని డిమాండ్ ఆ విధంగా చర్యలు తీసుకునేలా వైసీపీ వత్తిడి తీసుకువస్తున్నారు. భర్త చనిపోయిన స్త్రీకి పింఛన్లు మంజూరు లో గత ఆరు నెలలకు ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని , ఇదేనా మీ పారదర్శకత అంటూ ఇది సహేతుకమేనా అని ప్రశ్నించారు. చిన్న శ్రీను గారి ప్రెస్ మీట్ మూడు జిల్లాల ప్రజలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు. తాజా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులకి శుభాకాంక్షలు. నూతన వత్సరంలో శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటున్నానని, . జిల్లా రూపు రేఖలు మార్చే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం త్వరగా జరగాలని ఆకాంక్షించారు. ఈసమావేశంలో పులి రాజు, నెక్కల నాయుడు బాబు, గార తౌడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఉగాది నుంచే ఏం.ఎల్.ఏ. కిమిడి కళా వెంకటరావు

చీపురుపల్లి డిసెంబర్ 31 మేజర్ న్యూస్: మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం ఉగాది నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు చెప్పారు. రాష్ట్రంలో మంచి ప్రభుత్వం వచ్చిందని ప్రజలంతా సంతోషంగా ఉన్నారని , పేద ప్రజలకు ఇచ్చే పింఛన్ రూ.2 వేలు నుంచి రూ.3 వేలు చేయడానికి జగన్ ప్రభుత్వానికి ఐదేళ్లు పడితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు పాత బకాయిలు 3 వేలు, తరువాత 4 వేలు కలిపి ఇచ్చిన చంద్రబాబునాయుడు ప్రభుత్వం మంచి ప్రభుత్వమని వెంకటరావు అన్నారు. చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఏ విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ముందుగానే జనవరి నెల పింఛన్లు కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. ప్రజలకు ఎప్పుడు ఏమి చేయాలి అనే విజ్ఞత కలిగిన చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం దశలవారీగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఉచిత గ్యాస్ సిలండర్లుతో పాటు వచ్చే ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు. రైతులు ధాన్యాన్ని స్వేచ్ఛగా అమ్ముకున్నారని, రైతులు ఇచ్చిన ప్రతి ధాన్యం గింజకు ప్రభుత్వం డబ్బులు చెల్లించిందన్నారు. తోటపల్లి కాలువ నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 37 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో కుడి, ఎడమ కాలువలను ఆధునీకరించడం జరుగుతుందన్నారు. మంజూరు చేసిన నిధుల్లో కుడి కాలువను శుభ్రం చేయడానికి రూ. 7 కోట్లు వరకు ఖర్చు చేయడానికి తోటపల్లి అధికారులు నిర్ణయం చేశారన్నారు. చీపురుపల్లి పరిధిలో వచ్చే మే నెలకు కాలువను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. జూన్ నాటికి నీటిని విడుదల చేసి 52 వేలు ఎకరాలకు సాగు నీరు అందిస్తామని ఎంఎల్ఏ వెల్లడించారు. గత జగన ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో అరెస్టులు, అక్రమ కేసులతో రాష్ట్రాన్ని వణికించిందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తుల రాజు, నియోజకవర్గ నాయకులు డి.రామచంద్రడు, పైల బలరాం, సారేపాక సురేష్ కుమార్, వెన్నె సన్యాసి నాయుడు, టి. కిరణ్, చనుమోలు రమణ, గవిడి నాగరాజు, రెడ్డి గోవిందా, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ విజినిగిరి శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి కోట్ల కృష్ణ , పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి 60 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

పాచిపెంట, డిశంబర్ 31, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు వేస్తానని, ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పాచిపెంట మండలం పణుకువలస పంచాయతీ చెరుకుపల్లి గ్రామం నుండి పారమ్మ గుడి వరకు సుమారు రెండు కిలోమీటర్లు తారు రోడ్డు, అర కిలోమీటర్ సిసి రోడ్డును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద చీపురు వలస గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఆగష్టు నెలలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశానని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో చాలా శిలా ఫలకాలు పెట్టారని, కానీ పనులు చేయడానికి నిధులు విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతీ మండలానికి సుమారు ఇరవై కోట్ల రూపాయల మేరకు పనులు మంజూరు చేసామని తెలిపారు. మండలంలో గ్రామాల్లో ఉండే పనులను వారే పూర్తి చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. సాలూరు నియోజకవర్గంలో ఎనభై కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వెళ్ళడానికి కూడా సరైన సదుపాయం లేదన్నారు. గర్భిణీలకు, అనారోగ్యంతో బాధపడే వృద్దులకు రోడ్డు సదుపాయం లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వారి ఇబ్బందులను గమనించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టి తీసుకువెళ్లానని, వెంటనే ఆయన స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసుకుని నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. కారడవలస గ్రామంలో నివసించే వారు ఆసుపత్రికి వెళ్లాలంటే నలభై కిలోమీటర్లు వెళ్లాలని, వారి కోసం కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, చుట్టుపక్కల పదమూడు గిరిజన గ్రామాల ప్రజలు అక్కడ వైద్యం చేయించుకుంటున్నారని



వివరించారు. నియోజకవర్గంలో నివసించే ప్రజలకు అండగా ఉంటానని, ఏ సమయంలో వచ్చినా స్పందిస్తానని మంత్రి అన్నారు. శంబర పోలమ్మ గుడి వరకు రోడ్డు వేయించామని, గవరపల్లి ముత్యాలమ్మకు గుడి కట్టించి రోడ్డు వేయించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమయానికి పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెలా ఒకటవ తారీకునే జీతాలు అందిస్తోందని తెలిపారు. చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల ప్రజల ఆకలి తీర్చాలని ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసేసి, పేదల కడుపు కొట్టిందని కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించిందని అన్నారు. ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఇస్తోందని, కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమ ప్రభుత్వమని, మహిళల కోసం ఉగాది నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులో తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రతీ సోమవారం ఒక్కో మండలంలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ కు ప్రతీ అధికారి హాజరు అవుతారని వారి సమక్షంలో సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా త్రాగు నీరు, సాగు నీరు, విద్యా, వైద్యం, రోడ్లపై దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం సుమారు మూడు వందల కోట్ల రూపాయలతో రాష్ట్రం మొత్తం రోడ్లు వేయడానికి పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన పార్టీ నాయకులు, పాచిపెంట తహశీల్దార్ రవి, మండలాభివృద్ధి అధికారి డి. వి.కె.పాత్రో, గిరిజన అభివృద్ధి సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి. సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ బి.వి.వి. సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడ్రపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు



మునగపాక మేజర్ న్యూస్ డిసెంబర్ 30 : మండలంలో వాడ్రపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు తహసిల్దార్ ఎస్.ఆదిమహేశ్వరరావు అధ్యక్షతన జరిగింది, ఈ సదస్సులో అనకాపల్లి జిల్లా సర్వేయర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ గోపాల్ పాల్గొని మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ప్రజలకు సమస్యలు పరిష్కార అయ్యేవిధంగా రెవెన్యూ సిబ్బంది పనిచేస్తుందన్నారు, ఈ రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, రెవెన్యూ సదస్సులో 10 దరఖాస్తులు వచ్చాయని విఆర్ఓ రాము తెలిపారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి పడాల్, వీఆర్వో రాము, సర్వేయర్ ఉమా, వీఆర్ఏ చిన్న, కూటమి నాయకులు మల్ల వరాహ నరసింగరావు, కాండ్రేగుల నూక అప్పారావు, మల్ల శేషు, సూరిశెట్టి రాము, సూరిశెట్టి శివాజీ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 40 వేలకు పైగా పార్టీ సభ్యత్వ నమోదు

చీపురుపల్లి డిసెంబర్ 31 మేజర్ న్యూస్: గత 42 ఏళ్ళ చీపురుపల్లి నియోజకవర్గంలో 40 వేలకుపైగా పార్టీ సభ్యత్వ నమోదు చేసేలా చేసిన



నియోజకవర్గ పార్టీ నాయకులకు, కార్యకర్తలు సమిష్టి కృషితో సాధ్యపడిందని ఏంఎల్ఏ కిమిడి కళావెంకటరావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, నియోజకవర్గం నాయకులు డి.రామచంద్రడు, పైల బలరాం, సరేపాక సురేష్ కుమార్, వెన్నె సన్యాసి నాయుడు, టి. కిరణ్, చనుమోలు రమణ, గవిడి నాగరాజు, రెడ్డి గోవింద తదితరులతో కలసి పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదులో క్రియాశీల పాత్ర పోషించిన వారందరిని ఆయన అభినందించారు. జిల్లా పార్లమెంటరీ పరిధిలో చీపురుపల్లి నియోజకవర్గం సభ్యత్వ నమోదులో నాల్గో స్థానంలో నిలిచిందన్నారు. టిడిపి సీనియర్ నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులరాజు రూ. లక్ష చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని వెంకటరావు అన్నారు. ఈ మేరకు నమోదు కార్డును త్రిమూర్తులరాజుకి అందజేశారు.

# పండుగలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

మునగపాక మేజర్ న్యూస్ డిసెంబర్ 31 : మండలంలో వాడ్రాపల్లి, మల్లవరం గ్రామాల్లో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు మరియు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హేయాయంలో 200 రూపాయల పెన్షన్ 1000 రూపాయలు కు, వెయ్యి



రూపాయల పెన్షన్ 2000కు పెంచడం జరిగింది,. అదే గత వైసిపి ప్రభుత్వం లో 2000 పెన్షన్ ?3,000 కు దపదపాలుగా ఐదు సంవత్సరాల కాలంలో పెంచారు కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేద వాడి ఆకాంక్షకు అనుగుణంగా ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ మూడు వేల నుండి నాలుగు వేలకు ఒకేసారి పెంచిన ఘనత మన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహాయ సహకారాలతో మండలం మొత్తం అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేసుకోవడం అలాగే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో మన శాసనసభ్యులు కృషి మరువలేనిది అన్నారు ఈ కార్యక్రమంలో మల్ల వరాహ నర్సింగ రావు కాండ్రేగుల నూక అప్పారావు శివ సూరిశెట్టి శివాజీ గుబ్బల సత్యనారాయణ పొడుగు లక్ష్మణరావు ఇందల రమణ బాబు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.